

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 125 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 16 డిసెంబర్ 2024 | వెల : 4/-

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



## 'మహా' మంత్రివర్గ విస్తరణ

- 37 మంది ప్రమాణస్వీకారం
- ఫడ్నవీస్ క్యాబినెట్‌లోకి ధనుంజయ్ ముండే.. పంకజ్ ముండే..
- మంత్రులుగా సరిగ్గా పని చేయని వారిని ఏక్ నాథ్ షిండే గ్రూప్ నుంచి నలుగురు, బీజేపీ నుంచి ముగ్గురు, అజిత్ పవార్ గ్రూప్ నుంచి ఇద్దరిని తప్పిస్తారని సమాచారం
- మహారాష్ట్ర క్యాబినెట్ విస్తరణపై ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాలతో చర్చించారని సమాచారం


# అరాచక పాలన మరువం

- కేసీఆర్‌కు మహేశ్ కుమార్ గౌడ్ కీలక లేఖ
- ఏడాది కాలంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల వివరాలతో లేఖ
- రాష్ట్రాన్ని అప్పులుపాలు చేసిందెవరు? అంటూ ప్రశ్నల వర్షం
- సెంటిమెంట్ పేరుతో రెండుసార్లు అధికారంలోకి వచ్చి మీరు గడీల పాలనతో ప్రజలకు కన్నీరు మిగిల్చారు.
- నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ఉద్యమించి.. పీఠమెక్కాక మాయమాటలతో పాలించారు




**హైదరాబాద్**

కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు నిరంతరం బురద జల్లుతూ ప్రజలను తప్పుదారి పట్టించడం మానుకోవాలంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. ఆరు పేజీల బహిరంగ లేఖలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు పోరాటం చేసిందెవరు? దాని ఫలితం అనుభవించిందెవరు? మిగులు బడ్జెట్‌తో రాష్ట్రాన్ని ఇస్తే అప్పుల పాలు చేసిందెవరు? అంటూ సవాలక్ష ప్రశ్నలతో బహిరంగ లేఖను పంపారు. మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో ప్రజా ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ఆ లేఖలో వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలపై స్పష్టత ఇచ్చే దిశలో తాను ఈ లేఖ రాస్తున్నట్లు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనతోనే తెలంగాణ వెనకబాటుకు గురైందని ఆరోపించారు. సెంటిమెంట్ పేరుతో రెండుసార్లు ముఖ్యమంత్రి కుర్చీలోకి వచ్చిన కేసీఆర్, గడీల పాలన చేసి ప్రజలకు కన్నీరు మిగిల్చారని విమర్శించారు. రాష్ట్రానికి గుండెకాయలాంటి సచివాలయానికి - మిగతా3లో




## జమిలి ఎన్నికల బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం

- ఒకే దేశం - ఎన్నిక బిల్లుపై కేంద్రం పునరాలోచన..?
- రేపు పార్లమెంట్‌లో బిల్లు పెట్టేది అనుమానమే..!
- తాజాగా సవరించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో సోమవారం నాటి ఎజెండాలో ఈ రెండు బిల్లులను తొలగించింది
- పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20న ముగియనున్నారు.
- రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు- 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ బిల్లు), 2024కి ఆమోద ముద్ర వేసింది.



## ఈవీఎంలపై విశ్వాసం లేకుంటే...

- ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు
- గెలిచినప్పుడు ఎన్నికల ఫలితాలను అంగీకరించినప్పుడు, ఓడిపోయినప్పుడు ఈవీఎంలను తప్పుపట్టరాదు
- ఓటింగ్ మిషన్లను విశ్వసించనప్పుడు ఎన్నికల్లో పోటీకి పార్టీలు దూరంగా ఉండాలి
- సిద్ధాంతాల పరంగానే కానీ పక్షపాతంతో తాను మాట్లాడటం లేదు
- సెంట్రల్ విస్టా వంటి మౌలిక వసతుల ప్రాజెక్టుకు తాను సపోర్ట్ చేశా



## పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటరు

- గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటం
- పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారు
- దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారు
- విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారు
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

# బీఆర్ఎస్ నేతలకు సవాల్, చర్చకు సిద్ధమా

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారు
- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారు
- బీఆర్ఎస్ పాలనలో రూ.7,11,911 కోట్ల అప్పులను తెలంగాణ ప్రజలకు మిగిల్చారు
- బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులు కట్టకుండా వదిలేశారు



**ఖమ్మం**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్, ఆ పార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక అంశాలపై తెలంగాణ ప్రజలను బీఆర్ఎస్ నేతలు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్తం చేశారని భట్టి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో రూ.7,11,911 కోట్ల అప్పులను తెలంగాణ ప్రజలకు మిగిల్చారని భట్టి ఆరోపించారు. వారి హయాంలో చేసిన అప్పులపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు - మిగతా3లో

# సంక్రాంతికి పక్కా?



- తాజాగా ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ విస్తరణ కోసం అనుమతి తీసుకున్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. కేబినెట్ 12 మందితో ఏర్పడింది.
- ఆరు పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. తాజాగా వాటి భర్తీకి లైన్ క్లియర్ అయింది.
- సామాజిక సమీకరణలకు కేబినెట్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది

**హైదరాబాద్**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచింది. కేబినెట్ 12 మందితో ఏర్పడింది. ఆరు పోస్టులు ఇంకా ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా వాటి భర్తీకి లైన్ క్లియర్ అయింది.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయింది. ఈ నేపథ్యంలో క్యాబినెట్ బెర్తుల ఖాళీలు భర్తీ చేసేందుకు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కసరత్తు మొదైలంది. కాంగ్రెస్ మార్కు రాజకీయాలు రాష్ట్రంలో ఊపందుకున్నాయి. తాజాగా ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి కేబినెట్ విస్తరణ కోసం అనుమతి తీసుకున్నారు. ఆరుగురి పేర్లు ఖరారు చేసుకుని వస్తారని తెలుస్తోంది. దీంతో ఆశావహులు అలర్ట్ అయ్యారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కూడా మరో జాబితాతో ఢిల్లీ వెళ్లారు. ఆయన ప్రధానంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుతోపాటు మరికొంత మంది కోసం లాబీయింగ్ చేస్తున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కూడా భట్టిని కలిశారు. తన పేరు సిఫారసు చేయాలని కోరారని సమాచారం.ఇదిల ఉంటే.. మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఢిల్లీలో రచ్చ చేశారు. పార్టీలో పాత వారికన్నా కొత్తవారికి ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస మున్షికి - మిగతా3లో



## రీజనల్ రింగ్ రోడ్డుకు మహర్ధశ

రీజినల్ రింగు రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్

ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సగం తెలంగాణ అభివృద్ధి


ఇప్పటికే ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తయింది

తెలంగాణ మణిహారంగా చేపడుతున్న రీజినల్ రింగు రోడ్డుపై కీలక అప్డేట్ వచ్చింది.

**హైదరాబాద్**

తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డు సూపర్ గేమ్ ఛేంజర్ అని ప్రభుత్వ పెద్దలు వెల్లడిస్తున్నారు. ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే సగం తెలంగాణ అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ చుట్టూ ఉన్న ఔటర్ రింగు రోడ్డు నుంచి సుమారు 40 కి.మీ దూరం నుంచి ఈ ప్రాజెక్టును ప్రతిపాదించిన సంగతి తెలిసిందే. ఉత్తర, దక్షిణ భాగాలుగా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఉత్తర భాగం భూసేకరణ దాదాపు పూర్తయింది.తెలంగాణ మణిహారంగా చేపడుతున్న రీజినల్ రింగు రోడ్డుపై కీలక అప్డేట్ వచ్చింది. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి (159 కి.మీ.) అవసరమైన సాంకేతిక, ఆర్థికపరమైన అనుమతులు వెంటనే ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఢిల్లీ పర్యటనలో - మిగతా3లో

# 'మహా' మంత్రివర్గ విస్తరణ



**ముంబై:** మహారాష్ట్ర మంత్రివర్గ విస్తరణ జరిగింది. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ సారథ్యంలోని 'మహాయుతి' ప్రభుత్వంలో కొత్తగా 37 మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. బీజేపీ నుంచి 19 మంది, 11 మంది షిండే శివసేన నుంచి, ఏడుగురిని ఎన్‌సీపీ నుంచి మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాగపూర్‌లోని రాజ్‌భవన్‌లో ఆదివారం సాయంత్రం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణ కొత్త ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి ఆ కార్యక్రమానికి హాజరయ్యారు. డిసెంబర్ 5న ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, ఉపముఖ్యమంత్రులుగా అజిత్ పవార్, ఏక్‌నాథ్ షిండే ప్రమాణం చేశారు. అనంతరం తొలిసారి ఆదివారం మంత్రివర్గ విస్తరణ జరిగింది.

**కొత్త మంత్రులు వీరే**

బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే, రాధాకృష్ణ విఖే పాటిల్, ఆశిష్ షెలార్, చంద్రకాంత్ పాటిల్, గిరీష్ మహాజన్, గణేష్ నాయక్, మంగళ్ ప్రతాప్ లోథా, జయకుమార్ రావల్, పంకజ ముండే, అతుల్ సావే మంత్రులుగా ప్రమాణస్వీకారం నుంచి. కాగా, షిండే శివసేన నుంచి దాదా భుసే, శంభురాజ్ దేశాయ్, సంజయ్ రాథోడ్, గులాబ్‌రావు పాటిల్, ఉదయ్ సామంత్ ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఉన్నారు. అజిత్ పవార్ ఎన్‌సీపీ నుంచి మాణిక్రావు కోకటే, దత్తాత్రేయ్ విఠోభా భర్నే, హసన్ ముష్రిఫ్, అదితి సునీల్ టట్కరే, ధనంజయ్ ముండే ప్రమాణస్వీకారం చేశారు.

**ఒకే దశలో ఎన్నికలు**

288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబర్ 20వ తేదీన ఒకే దశలో ఎన్నికలు జరిగాయి. నవంబర్ 23న ఫలితాలు వెలువడ్డాయి. మహాయుతి కూటమి 230 స్థానాలను కైవసం చేసుకుని మరోసారి అధికార పగ్గాలు చేపట్టింది. కేబినెట్ విస్తరణలో భాగంగా 37 మందికి చోటు కల్పించగా, మహా క్యాబినెట్‌లో గరిష్టంగా 43 మందిని తీసుకునే అవకాశం ఉంటుంది.

# జమిలి ఎన్నికల బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం

**న్యూఢిల్లీ :** ఒకే దేశం-ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తున్నది. వాస్తవానికి, సోమవారం పార్లమెంట్‌లో బిల్లులు ప్రవేశపెట్టనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈ క్రమంలో రాజ్యాంగం (129వ సవరణ) బిల్లు, కేంద్ర పాలిత ప్రాంత చట్టాల (సవరణ) బిల్లులను సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు జాబితా చేసింది. తాజాగా సవరించిన లోక్‌సభ బిజినెస్ జాబితాలో సోమవారం నాటి ఎజెండాలో ఈ రెండు బిల్లులను తొలగించింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 20న ముగియనున్నారు. గురువారం కేబినెట్ రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు- 2024, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ బిల్లు), 2024కి ఆమోద ముద్ర వేసింది.



ఆ తర్వాత శుక్రవారం సాయంత్రం బిల్లులకు సంబంధించిన ప్రతులను సభ్యులకు పంపిణీ పూర్తయ్యింది. ఈ క్రమంలో కేంద్రం బిల్లులను ప్రవేశపెడుతుందా? లేదా? అన్నది చర్చనీయాంశంగా మారింది. వాస్తవానికి జమిలీ ఎన్నికల కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణను చేర్చాల్సి రానున్నది. పార్లమెంట్ పదవీకాలంలో మార్పు కోసం 83 అధికరణ, అసెంబ్లీ పదవీకాలం సవరణ కోసం 327 అధికరణను సవరించాల్సి ఉంటుంది. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని అత్యున్నత స్థాయి కమిటీ సిఫారసుల మేరకు రాజ్యాంగ (129వ సవరణ) బిల్లును కేంద్రం రూపొందించిన విషయం తెలిసిందే. ముసాయిదా బిల్లుల ప్రకారం సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ మొదటి సమావేశానికి రాష్ట్రపతి నోటిఫై చేసిన తేదీ నుంచి ఏకకాల ఎన్నికలు అమలులోకి వస్తాయి.

రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం.. ఈ నియమిత తేదీ తర్వాత ఎన్నికైన అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీ కాలాలు, లోక్‌సభ పూర్తికాల వ్యవధితో పాటు ముగిసేలా తగ్గిస్తారు. తద్వారా ఏకకాల ఎన్నికలకు మార్గం సుగమమవుతుంది. 2024 లోక్‌సభకు సంబంధించి మొదటి సమావేశం ముగిసిందున.. తదుపరి లోక్‌సభ ఎన్నికలు 2029లో జరుగుతాయి. ఆ లోక్‌సభ తొలి సమావేశంలో రాష్ట్రపతి నోటిఫై చేస్తే.. ఆ లోక్‌సభ పూర్తి పదవీ కాలం ఉంటే 2034లో తొలి విడత జమిలీ ఎన్నికలు జరుగుతాయి. బిల్లు ప్రకారం అసెంబ్లీలకు ఉన్న నిబంధనలు కేంద్ర పాలిత ప్రాంతాలైన ఢిల్లీ, జమ్మూ కశ్మీర్, పుదుచ్చేరికి వర్తిస్తాయి. కొత్త జమిలి ఎన్నికల బిల్లు ప్రకారం నిర్దేశిత కాల పరిమితి కన్నా ముందే పార్లమెంట్, రాష్ట్ర, యూటీల అసెంబ్లీలు రద్దయితే, ఆయా అసెంబ్లీలకు, పార్లమెంట్‌కు మిగిలి ఉన్న కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు జరుగుతాయి.

**డిసెంబర్ 16న..**

నవంబర్ 25వ తేదీన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. లోక్‌సభ ముందుకు ఈ బిల్లును సోమవారం అంటే డిసెంబర్ 16వ తేదీ తీసుకు వచ్చేందుకు కేంద్రం రంగం సిద్ధం చేసింది. ఆ క్రమంలో లోక్‌సభ బిజినెస్‌లో సైతం దీనిని పొందు పరిచింది.

**కేంద్ర మంత్రులు సైతం..**

ఈ బిల్లుతో పాటు మరో బిల్లును కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ మేఘవాల్ సభలో ప్రవేశపెడతారని ఇప్పటికే కేంద్రం సైతం ఓ స్పష్టమైన ప్రకటన చేసింది. అయితే లోక్‌సభలో బిజినెస్ జాబితా నుంచి ఈ రెండు బిల్లులను తొలగించింది. రివైజ్ చేసిన లోకసభ బిజినెస్‌లో జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లులు లేవు. ఈ సమావేశాల్లోనే జమిలి బిల్లులు పార్లమెంటు ముందుకు తీసుకురానున్నట్లు పలువురు కేంద్ర మంత్రులు ఇప్పటికే ప్రకటించారు. అలాంటి వేళ.. ఈ బిల్లు ఆమోదింప చేసుకొనేందుకు మోదీ ప్రభుత్వం సందిగ్ధంలో పడడంపై సర్వత్ర సందేహాలు వ్యక్తమవుతోన్నాయి.

**ఎందుకంటే..**

సార్వత్రిక ఎన్నికలతో పాటు అన్ని రాష్ట్రాలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తుంది. అందుకోసం జమిలి ఎన్నికల నిర్వహించాలని భావిస్తోంది. ఎందుకంటే.. ప్రతి ఏటా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఎక్కడో అక్కడ..ఎప్పుడో అప్పుడు ఎన్నికలు లేదా ఉప ఎన్నికలు జరుగుతునే ఉంటాయి. దీంతో ఎన్నికల కోడ్ అమల్లో ఉండడం.. అలాగే వివిధ రాష్ట్రాల్లో అధికార యంత్రాంగం అంతా ఆయా ఎన్నికల క్రతువులో పాల్గొంటున్నాయి.


**ఆ సమస్యల నుంచి..**

దాంతో పలు సమస్యలు ఉత్పన్నమవుతోన్నాయి. ఈ తరహా సమస్యల నుంచి బయట పడేందుకు జమిలి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తుంది. అందుకోసం ఈ బిల్లును ఆమోదింప చేసుకొనేందుకు ప్రయత్నం చేస్తుంది. అలాంటి వేళ.. ఇలా చివరి నిమిషంలో మోదీ ప్రభుత్వం వెనక్కి తగ్గడం పట్ల పలు సందేహాలకు తావిస్తోంది.

## కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడం ఇష్టం లేక..

# చేతి వేళ్లు నరుక్కున్న వ్యక్తి

అహ్మదాబాద్: బంధువుకు చెందిన సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న వ్యక్తి ఆ జాబ్ పట్ల విసిగిపోయాడు. పని మానేయడంపై తన బంధువుకు చెప్పే ధైర్యం చేయలేకపోయాడు. దీంతో కంప్యూటర్ ఆపరేటర్ పనికి అనర్హుడయ్యేందుకు తన చేతి వేళ్లను నరుక్కున్నాడు. చేతబడి కోసం ఎవరో ఈ పని చేసినట్లు నమ్మించేందుకు ప్రయత్నించాడు. గుజరాత్‌లోని సూరత్‌లో ఈ సంఘటన జరిగింది. 32 ఏళ్ల మయూర్ తారాపరా తన బంధువుకు చెందిన వజ్రాల సంస్థలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. ఆ పని పట్ల విసిగిపోయిన అతడు జాబ్ మానేయాలనుకున్నాడు. అయితే ఈ విషయాన్ని బంధువుకు చెప్పే ధైర్యం చేయలేకపోయాడు. కాగా, డిసెంబర్ 8న రాత్రి పది గంటల సమయంలో బైక్‌పై స్నేహితుడి ఇంటికి తారాపరా బయలుదేరాడు. అమ్రోలిలోని వేదాంత సర్కిల్ సమీపంలోని రింగ్‌రోడ్ వద్ద బైక్ ఆపాడు. కొనుగోలు చేసిన పదునైన కత్తితో ఎడమ చేతిలోని నాలుగు వేళ్లను నరుక్కున్నాడు. నరుక్కున్న వేళ్లను, కత్తిని ఒక సంచిలో ఉంచి దూరంగా విసిరేశాడు. రక్తం కారకుండా మోచేతి దగ్గర తాడు




కట్టుకున్నాడు. ఫ్రెండ్స్‌కు ఫోన్ చేయగా అక్కడకు వచ్చి అతడ్ని హాస్పిటల్‌కు తరలించారు. మరోవైపు బైక్‌పై వెళ్తున్న తనకు కళ్లు తిరగడంతో అక్కడ అచేతనంగా పడిపోయినట్లు పోలీసులకు తారాపరా తెలిపాడు. పది నిమిషాల తర్వాత స్పృహలోకి వచ్చినప్పుడు ఎడమ చేతి నాలుగు వేళ్లు నరికివేయడాన్ని గమనించినట్లు చెప్పాడు. చేతబడి కోసం ఎవరో ఈ పనిచేసినట్లు అనుమానం వ్యక్తం చేశాడు. తారాపరా ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును క్రైమ్ బ్రాంచ్‌కు అప్పగించారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలించారు. సాంకేతిక, నిఘా ఆధారాలు సేకరించారు. దీంతో తారాపరానే తన చేతి వేళ్లను నరుక్కున్నట్లు పోలీసులు తెలుసుకున్నారు. కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయడం ఇష్టం లేక ఇలా చేశాడని పోలీస్ అధికారి తెలిపారు. ఒక బ్యాగ్‌లో మూడు వేళ్లు, మరో బ్యాగ్‌లో కత్తిని కనుగొని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

## ఢిల్లీ ఎన్నికల కోసం ఆప్ తుది జాబితా..
## న్యూఢిల్లీ నుంచి అరవింద్ కేజ్రీవాల్ పోటీ



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితా విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. గ్రేటర్ కైలాష్ నుంచి మంత్రి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పూర్ నుంచి గోపాల్ రాయ్ బరిలోకి దిగుతున్నారు. శకుర్ బస్తీ నుంచి సత్యేంద్ర కుమార్ జైన్, రాజిందర్ నగర్ నుంచి దుర్గేష్ పాఠక్ పోటీ చేయనున్నారు. కాగా, తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. తమ పార్టీ పూర్తి విశ్వాసంతో, సన్నాహాలతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తుందని అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. 'బీజేపీ కనిపించదు. సీఎం ఫేస్ వ్యక్తి, బృందం, ప్రణాళిక, ఢిల్లీపై దృష్టి వారికి లేదు. వారికి ఒకే ఒక్క నినాదం ఉంది. 'కేజ్రీవాల్‌ను తొలగించండి'. ఈ ఐదేళ్లలో ఏమి చేశారో వారిని అడగండి. 'కేజ్రీవాల్‌ను మేం దుర్భాషలాడాం' అని చెబుతారు' అని విమర్శించారు. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

## ఈవీఎంలపై విశ్వాసం లేకుంటే...




**న్యూఢిల్లీ:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లపై కాంగ్రెస్ అభ్యంతరాలను జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తోసిపుచ్చాడు. 'ఇండియా' కూటమిలో ఒమర్ అబ్దుల్లా నేషనల్ కాన్ఫరెన్స్ భాగస్వామిగా ఉండటంతో పాటు కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌సీ-కాంగ్రెస్ కలిసి పోటీ చేశాయి. కాంగ్రెస్ పార్టీ తరచు ఈవీఎంలపై అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో పాటు బ్యాలెట్ ఎన్నికలకు డిమాండ్ చేస్తోంది. హర్యానా, అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం ఈవీఎంల వినియోగంపై మరింత దాడి చేసింది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా పీటీఐకి ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశారు. గెలిచినప్పుడు ఎన్నికల ఫలితాలను అంగీకరించినప్పుడు, ఓడిపోయినప్పుడు ఈవీఎంలను తప్పుపట్టరాదని అన్నారు. "ఇదే ఈవీఎంలతో వందకు పైగా ఎంపీలను గెలిచినప్పుడు పార్టీ విజయాన్ని సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ తర్వాత కొద్దినెలలకే ఎన్నికలు ఫలితాలు మీ అంచనాలకు అనుగుణంగా రానప్పుడు ఈవీఎంలు మీకు నచ్చకుండా పోతున్నాయి" అని ఒమర్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఓటింగ్ మిషన్లను విశ్వసించనప్పుడు ఎన్నికల్లో పోటీకి పార్టీలు దూరంగా ఉండాలన్నారు. బీజేపీ ప్రతినిధి తరహాలో మీ మాటలు ఉన్నాయని మీడియా అడిగినప్పుడు "అలాంటిదేమీ లేదు.. ఒప్పు ఎప్పుడూ ఒప్పే" అని ఆయన సమాధానమిచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో తాను ఓడినప్పటికీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదహరించారు. సిద్ధాంతాల పరంగానే కానీ పక్షపాతంతో తాను మాట్లాడటం లేదని, సెంట్రల్ విస్టా వంటి మౌలిక వసతుల ప్రాజెక్టుకు తాను సపోర్ట్ చేశానని విషయాన్ని గుర్తు చేసారు. ఢిల్లీలో సెంట్రల్ విస్టా ప్రాజెక్టు మంచిదేని, అలాగే కొత్త పార్లమెంటు భవనం నిర్మాణం చాలా మంచి ఆలోచన అని తాను నమ్ముతానని అన్నారు. పాత పార్లమెంటు భవనం మనుగడ కాలం తగ్గినందున కొత్త పార్లమెంటు భవనం అవసరం ఉందని చెప్పారు. జమ్మూ కశ్మీర్‌లో గత నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఫలితాలపై ఒమర్ అబ్దుల్లా అసంతృప్తితో ఉన్నారంటూ వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా తాజా వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంపై కాంగ్రెస్ పెద్దగా దృష్టి పెట్టకుండా తమపైనే ఎక్కువగా కాంగ్రెస్ ఆధారపడిందని పలువురు ఎన్‌సీ నేతలు సైతం వ్యాఖ్యానించారు. 90 మంది సభ్యుల జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో ఎన్‌సీ 42 సీట్లు గెలుచుకోగా, కాంగ్రెస్ 6 సీట్లు దక్కించుకుంది

## భార్యతో కలిసి ఆప్‌లో చేరిన..
## బీజేపీ నేత రమేష్ పెహల్వాన్



**న్యూఢిల్లీ:** బీజేపీ నేత రమేష్ పెహల్వాన్ తన భార్య కుసుమలతతో కలిసి ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో ఆదివారం చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ సమక్షంలో ఆ పార్టీ కండువా కప్పుకుని సభ్యత్వం తీసుకున్నారు. ఇప్పటికే బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన పలువురు నేతలు ఆప్‌లో చేరారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కొందరు పోటీలో ఉన్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కోసం నాలుగో జాబితాను ఆప్ ఆదివారం విడుదల చేసింది. తుది జాబితాలో 38 మంది అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. ఆప్ చీఫ్, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న న్యూఢిల్లీ సీటు నుంచి అలాగే కల్కాజీ నుంచి సీఎం అతిషి పోటీ చేయనున్నారు. తుది జాబితా ప్రకటనతో ఢిల్లీ అసెంబ్లీలోని మొత్తం 70 స్థానాలకు అభ్యర్థులను ఆప్ ఖరారు చేసింది. మరోవైపు ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలైన అరవింద్ కేజ్రీవాల్ సీఎం పదవికి రాజీనామా చేశారు. 2025 ఫిబ్రవరిలో జరుగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 'ప్రజాకోర్టు' తీర్పు తర్వాత మాత్రమే తిరిగి ఆ పదవి చేపడతానని అన్నారు. అలాగే కాంగ్రెస్‌తో ముందస్తు ఎన్నికల పొత్తుకు అవకాశం లేదని తేల్చిచెప్పారు. సొంత బలంతోనే తమ పార్టీ ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేశారు.

# పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటరు




పాట ఉన్నంత కాలం గద్దర్ సజీవంగా ఉంటారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేటలో గద్దర్ రచనల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి హరీశ్‌రావు హాజరై మాట్లాడుతూ.. గద్దర్ అన్నది అర్ధ శతాబ్దపు పోరాటమన్నారు. పదవులకోసం ఆశ పడకుండా తన తండ్రి పోరాటాన్ని, చరిత్రను రేపటి భావి తరానికి అందించడానికి మంచి ప్రయత్నాన్ని సూర్యం తీసుకున్నారని అభినందించారు. దశాబ్దాల్లో జరిగిన ప్రతి పోరాటంలో గద్దరన్న ఉన్నారన్నారు. విప్లవ ఉద్యమం, తెలంగాణ ఉద్యమం, దళిత ఉద్యమం ప్రతి దాంట్లో న్యాయం వైపున నిలిచి అన్యాయాన్ని ప్రశ్నించారన్నారు. మలిదశ ఉద్యమంలో గద్దర్ అన్నను కలిసే అదృష్టం కలిగిందని.. వంద ఉపన్యాసాల సారం గద్దరన్న ఒక్క పాట ద్వారా చెబుతారన్నారు. చాలా సామాన్య పదాలతో ప్రజల హృదయాలల్లోకి చేరే విధంగా గద్దరన్న పాటలు ఉంటాయన్నారు. గద్దరన్న భౌతికంగా మన మధ్య లేకపోయిన పాట ఉన్నన్ని రోజులు గద్దరన్న సజీవంగానే ఉంటారని.. పొడుస్తున్న పొద్దుమీద పాట తెలంగాణ ఉద్యమాన్ని, సమాజాన్ని ఉర్రుతలూగించి ప్రజల్లో చైతన్యాన్ని నింపిందన్నారు. 2008లో తెలంగాణ కోసం రాజీనామా చేసిన టీఆర్ఎస్ ఎమ్మెల్యేలను, ఎంపీలపై తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి అభ్యర్థులను పెట్టాలని నిర్ణయిస్తే అది తప్పని వాదించిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి, కేసీఆర్‌కు అండగా గద్దర్ నిలబడ్డారనన్నారు. తూప్రాన్‌లో నీళ్లులేవు, హల్దీ వాగులో నుంచి వాటిక చెరువుకి లిఫ్ట్ పెట్టాలని గద్దర్ కోరితే ఎనిమిది నెలల్లోనే పూర్తి చేసి.. ఆయనతోనే ప్రారంభించామన్నారు. తెలంగాణ వచ్చాక జీహెచ్ఎంసీ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం అమలు కావడం లేదని గద్దర్ లేఖ రాస్తే వారికి వెంటనే ఒక్క సంతకంతో జీతాలు కేసీఆర్ పెంచారని.. అది గద్దర్‌కు కేసీఆర్ ఇచ్చిన గౌరవమన్నారు. సిద్దిపేటలో గద్దరన్న విగ్రహం పెట్టడం మాకు చాలా గౌరవమని.. పెట్టించే బాధ్యత నాది అంటూ హామీ ఇచ్చారు.

గద్దరన్న జీవిత చరిత్ర పైన ఒక డాక్యుమెంటరీ తీస్తే తాను సహకారం అందిస్తానన్నారు. స్వతంత్రం వచ్చి ఇన్ని ఏళ్లు అవుతున్నా ఇంకా సమాజంలో అసమానతలు ఉన్నాయన్నారు. అవి చెరిపేయాలంటే గద్దరన్న ఆలోచలు ముందుకు తీసుకోవాలన్నారు. ఎప్పటి వరకైతే ప్రభుత్వం ప్రజల ఆలోచలను తీసుకవెళ్లదో, అణిచివేత ఉంటదో అక్కడ ప్రభుత్వ అవార్డులకు అర్థం లేదనే మాట ఆ రోజు గద్దర్ చెప్పారని.. నేడు నందిని సిధారెడ్డి తిరస్కరించి చూపించారన్నారు. తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తెలంగాణ తల్లి చేతిలో బతుమ్మను మాయం చేసిన రేవంత్ రెడ్డి అవార్డు ఇస్తే తృణప్రాయంగా తిరస్కరించిన నందిని సిధారెడ్డి అని.. ఆయన మన సిద్దిపేట బిడ్డ కావడం నిజంగా గర్వకారణమన్నారు. త్వరలోనే గద్దర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఒక భారీ బహిరంగ సభను సిద్దిపేటలో నిర్వహించుకుందామన్నారు.

# అరాచక పాలన మరువం

-మొదటిపేజీ తరువాయి

రాకుండా ఫాంహౌస్‌కే పరిమితమై పాలన సాగించారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో అవినీతికి అడ్డూ అదుపు లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. మొదటి ముఖ్యమంత్రిగా దళితుడిని చేస్తానని చెప్పి, తిమ్మిని బమ్మిని చేసి కేసీఆర్ సీఎం కుర్చీలో కూర్చున్నారని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఉద్యమించి, మాయమాటలతో పీఠమెక్కిన కేసీఆర్ అన్యాయంతో పాలన సాగించారని విమర్శించారు.

ఉద్యమంలో కవులు, కళాకారులు, మేధావులు, విద్యావేత్తలు, విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు ఇలా సబ్బండ వర్గాలు ప్రాణాలకు తెగించి పోరాడితే చివరకు కేసీఆర్ రాష్ట్రాన్ని తమ కుటుంబ సభ్యుల కబంధ హస్తాల్లో బంధించి భ్రష్టు పట్టించారని ఆరోపించారు. బీఆర్ఎస్ పెత్తందారి సర్కార్ వల్ల విసిగిపోయిన ప్రజలు ఆ పాలనకు చరమగీతం పాడారని విమర్శించారు. అయినా కల్వకుంట్ల కుటుంబ సభ్యుల్లో కానీ, ఆ పార్టీ నేతల్లో కానీ ఎలాంటి మార్పు రాలేదని




ఆరోపించారు.

### బీఆర్ఎస్ అసత్యాల ప్రచారం

తెలంగాణ ఏర్పాటుకు సబ్బండ వర్గాలు పోరాడగా, సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చినట్లు విశ్వసించి ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం కట్టబెట్టారని వివరించారు. ప్రజలు తమకు అధికారం కట్టబెడితే ఓర్వలేక బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు, ఆ పార్టీ నేతలు అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఇదే పంథాలో సాగితే మీకు తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు. మూసీ పునరుజ్జీవనం కోసం అవినీతి జరిగిందని కేటీఆర్ గగ్గోలు పెడుతున్నారని ఆరోపించిన మహేశ్?కుమార్ గౌడ్, ఆ ప్రాజెక్టు డీపీఆర్ కోసం కేవలం రూ.150 కోట్లు ఖర్చు చేశామని, అంతకు మించి రూపాయి కూడా అదనంగా వ్యయం చేయలేదన్న వాస్తవాన్ని కేసీఆర్ గ్రహించాలన్నారు.

### అందె శ్రీపై కక్ష

జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీత రచయిత అందె శ్రీపై మీరు కక్ష గట్టి అవమానించారని, పదేళ్లు అధికారిక గీతం లేకుండా వ్యవహరించినట్లు ఆరోపించారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం గీతాన్ని అధికారికంగా ప్రకటించడంతో పాటు ఆ రచయితను గౌరవించుకోవడం తాము గర్వంగా భావిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నాయకులు అవాకులు చెవాకులు పేల్చడం మానుకునేలా కేసీఆర్ చూస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రీజనల్ రింగ్ రోడ్డుకు మహర్దశ

-మొదటిపేజీ తరువాయి

భాగంగా కేంద్ర మంత్రి గడ్కరీతో సమావేశమైన సీఎం రాష్ట్రానికి సంబంధించి పలు జాతీయ రహదారులు, ఇతర రహదారుల వివరాలను తెలియజేసి సత్వరం అనుమతులు మంజూరు చేయాలని కోరారు. 2017లోనే ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగాన్ని 161 ００ జాతీయ రహదారిగా ప్రకటించిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ రహదారి నిర్మాణానికి అవసరమయ్యే భూమిలో 94 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం సేకరించిందని చెప్పారు. మిగిలినవి కూడా పూర్తి చేస్తామమని త్వరతిగతిన పనులు ప్రారంభించేందుకు ఆర్థిక పరమైన అనుమతులు ఇవ్వాలని కోరారు. అందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు సీఎంవో వర్గాలు వెల్లడించాయి. ఇక దక్షిణ కాశీగా గుర్తింపు పొందిన శ్రీశైలంను హైదరాబాద్ నగరంతో అనుసంధానించే ఔఊ-765లో 125 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారుల ప్రమాణాలతో ఉందని, మిగిలిన 62 కిలోమీటర్లు ఆమ్రాబాద్ అటవీ ప్రాంతంలో ఉందని చెప్పారు. ఆ ప్రాంతంలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్ నిర్మించాలని, అందుకు 2024-25 బడ్జెట్లో నిధులు కేటాయించాలని కోరారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తే హైదరాబాద్ ఏపీలోని ప్రకాశం జిల్లా మధ్య 45 కిలోమీటర్ల దూరం తగ్గుతుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ముఖ్య నగరాలైన హైదరాబాద్-విజయవాడ (ఎన్.హెచ్-65) రహదారిని 6 వరుసలుగా విస్తరించే పనుల డీపీఆర్‌ను త్వరగా పూర్తి చేయాలని కోరారు. పర్వత్ మాల ప్రాజెక్ట్‌లో యాదగిరి గుట్ట దేవాలయం, నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ, నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ వద్ద రోప్ వేలను ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. గోదావరి, కృష్ణా నదులపై గిరిజనులు అత్యధికంగా నివసిస్తున్న ప్రాంతాల్లో.. ప్రజా రవాణాకు ఇబ్బందిగా ఉన్న 10 చోట్ల పాంటూన్ బ్రిడ్జిలు మంజూరు చేయాలన్నారు. నల్గొండ జిల్లాల్లో ఎన్.హెచ్-65 పక్కన 67 ఎకరాల ప్రభుత్వ భూమిలో ట్రాన్స్ పోర్ట్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారిని కలిసిన వారిలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పలువురు ఎంపీలు ఉన్నారు.

# రేవంత్ ధైర్యం ఏమిటీ

**హైదరాబాద్ :** అల్లు అర్జున్ అరెస్టు పై జరుగుతున్న చర్చ రెండు తెలుగు రాష్ట్రాలలో రాజకీయంగా సంచలనం సృష్టి స్తోంది. అల్లు అర్జున్ అరెస్టు వ్యవహారాన్ని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఖండించారు. ట్విట్టర్ వేదికగా రేవంత్ ప్రభుత్వాన్ని విమర్శించారు. అల్లు అర్జున్ అరెస్టుకు సంబంధించి.. తన ప్రమేయం ఏ మాత్రం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని వివరించారు. పుష్ప సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి హైదరాబాద్లోని ఆర్టీసీ ఎక్స్ రోడ్డు సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయిందని.. ఆమె కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకే పోలీసులు చర్యలు తీసుకున్నారని.. అరెస్ట్ కంటే ముందు అల్లు అర్జున్ కు పోలీసులు నోటీసులు జారీ చేశారని రేవంత్ వివరించారు. ఆ తర్వాత రేవంత్ అంతటితోనే ఆగలేదు. ఢిల్లీలో విలేకరులతో జరిగిన చిట్ చాట్ లో సంచలన వ్యాఖ్యలు చేశారు. " ఆయన ఏమైనా సరిహద్దుల్లో యుద్ధం చేశాడా? నాలుగు సినిమాలు చేశాడు.. అందులో పెట్టుబడి పెట్టాడు.. అంతకంటే ఎక్కువ పైసలు సంపాదించాడు. ఇవాళ ఏదో ఆయన అరెస్టు ను రకరకాలుగా చిత్రీకరించడం సరికాదని" రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దీంతో ఒక్కసారిగా మీడియాలో సంచలనం నమోదయింది. మీడియా కూడా అల్లు అర్జున్ అరెస్ట్ విషయాన్ని పక్కనపెట్టి.. అతడికి బెయిల్ వచ్చిన విషయాన్ని ప్రస్తావించడం మానేసి.. రేవంత్ చేసిన వ్యాఖ్యలకే ప్రాధాన్యం ఇవ్వడం మొదలు పెట్టింది. మొదట్లో చట్టం తన పని తాను చేసుకుపోతుంది అని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఆ తర్వాత అతడేమైనా సరిహద్దులో యుద్ధం చేసిన సైనికుడా? అని వ్యాఖ్యానించడంతో అల్లు అర్జున్ అరెస్టు వెనుక ఎవరు ఉన్నారో తెలిసిపోయింది. వాస్తవానికి రేవంత్ రెడ్డి ఇటీవల నాగార్జున ఎన్ కన్వెన్షన్ సెంటర్ కూల్చివేత విషయంలో కూడా ఇటువంటి వ్యాఖ్యలు చేయలేదు. కానీ అల్లు అర్జున్ విషయంలో మాత్రం మొహమాటం లేకుండా చెప్పేశారు. ఓ ఆంగ్ల న్యూస్ ఛానల్ చేసిన ఇంటర్వ్యూలోనూ రేవంత్ దూకుడుగానే మాట్లాడారు. అల్లు అర్జున్ అరెస్టుపై మొహమాటం లేకుండా స్పందించారు. ఏమైనా ఇండియా, పాకిస్తాన్ బోర్డర్ లో నిల్చొని యుద్ధం చేశాడా?, అతను కేవలం ఒక సినిమా హీరో. ఈ దేశం లో సల్మాన్ ఖాన్, సంజయ్ దత్ లాంటి సూపర్ స్టార్స్ అరెస్ట్ అవ్వలేదా?, పుష్ప 2 చిత్రానికి నిర్మాతలు కోరిన వెంటనే మేము బెనిఫిట్ షోస్ కి అనుమతిని ఇచ్చాము. సరైన ప్రోటోకాల్స్ లేకుండా ఆయన థియేటర్ కి వచ్చాడు. కారెక్కి నమస్కారం చేస్తూ ర్యాలీ కూడా చేసాడు. అలా చేయడం వల్లనే అక్కడ పరిస్థితులు అదుపు తప్పాయి. అతని కారణంగా ఒక మహిళ చనిపోయింది. ఒక పసి బిడ్డ చావు బ్రతుకుల్లో కొట్టుమిట్టాడుతున్నాడు. దీనిని మేము తేలికగా వదిలేయాలా?, దీనిపై మేము కేసు పెట్టి చర్యలు తీసుకోకపోయితే , జనాలు పెట్టలేదని మమ్మల్ని అడగరా?, తప్పు ఎవరు చేసినా తప్పే చట్టానికి ఎవ్వరూ అతీతులు కారు' అంటూ రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 'అల్లు అర్జున్ సైలెంట్ గా వచ్చి సినిమా చూసి వెళ్లిపోకుండా, కారు ఎక్కి చాలా హంగామా సృష్టించాడు. జనాలు ఎక్కువ ఉన్న చోట ఒక సెలబ్రిటీ వస్తే ఎలా ఉంటుందో అతనికి ఆ మాత్రం తెలియదా?, పోలీసులు వద్దని చెప్తున్నా కూడా లెక్క చేయకుండా ప్రోటోకాల్స్ ని ధిక్కరిస్తే ఏమి చెయ్యాలో మీరే చెప్పండి. అతనికి స్పెషల్ షో చూడాలని అనిపిస్తే ఇంట్లో హోమ్ థియేటర్ ఉంది , లక్షణంగా చూసుకోవచ్చు కదా, ఇలా లేనిపోని హంగామా సృష్టించడం ఎందుకు' అంటూ ఆయన సూటి ప్రశ్నలు వేసాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియా లో బాగా వైరల్ అయ్యింది. అల్లు అర్జున్ తీరుని తప్పు పెట్టేవాళ్ళు కొందరుంటే, మరి కొందరు మాత్రం ఆయనని సమర్థిస్తున్నారు. " ఒక సినీ నటుడు తన సినిమాను ఇంట్లో చూసుకోవచ్చు. లేకుంటే హోమ్ థియేటర్లో చూసుకోవచ్చు. అంతేగాని అంతమంది జనం వచ్చినచోటకు కార్లో చేయి ఊపుతూ రావడం వల్ల జనం భారీగా వచ్చారు. ఆ సమయంలో వారందరినీ కంట్రోల్ చేయడం పోలీసుల వల్ల కాలేదు. అందువల్లే తొక్కిసలాట జరిగింది. ఫలితంగా ఓ భర్త తన భార్యను కోల్పోవాల్సి వచ్చింది. తన కుమారుడిని కాపాడుకునేందుకు ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. ఇంతకంటే దారుణం ఏముంటుందని" రేవంత్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి కి సహజంగానే దూకుడు ఉంటుంది. ఆ దూకుడు వల్లే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు. నాటి అధికార భారత రాష్ట్ర సమితిని ఎక్కడికక్కడ ఎండగట్టారు. 2018 ఎన్నికల్లో కొడంగల్ అసెంబ్లీ స్థానంలో ఆయనను కావాలని ఓడించినప్పటికీ.. మల్కాజ్ గిరి స్థానం నుంచి ఎంపీగా గెలిచారు. ఆ తర్వాత పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీలో జవ సత్వాలు నింపారు. ఏకంగా అధికారంలోకి తీసుకొచ్చారు.. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి.. ఏడాది పాటు తన పరిపాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి తన దూకుడు తగ్గించుకోవడం లేదు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్నప్పటికీ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు.

## బీఆర్ఎస్ నేతలకు సవాల్, చర్చకు సిద్ధమా



-మొదటిపేజీ తరువాయి

సంబంధించి ఇప్పటివరకూ రూ.66,722 కోట్లు బ్యాంకులకు చెల్లించినట్లు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. మీరూ అప్పులు చేస్తున్నామని బీఆర్ఎస్ నేతలు మమ్మల్ని అంటున్నారు, వాళ్లు దోచుకోటానికి అప్పులు చేస్తే తాము ప్రజల కష్టాలు తీర్చేందుకు అప్పులు చేస్తున్నామని ఆయన చెప్పారు. పదేళ్లపాటు దోచుకున్న బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావు తమ ప్రభుత్వంపై నేడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో ప్రభుత్వ హాస్టళ్లను పట్టించుకోలేదు కాబట్టే నేడు అవి దయనీయ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని భట్టి మండిపడ్డారు.

### అది కాకుండా రూ.30 వేల కోట్లు..

రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క మాటనూ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని డిప్యూటీ సీఎం చెప్పారు. చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణ రైతులు ధాన్యం పండించారని వాటిని కొనుగోలు చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఒక పక్క బీఆర్ఎస్ చేసిన అప్పులు కడుతూనే మరో పక్క రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ నేతలు రైతు బీమా పదేళ్లపాటు కుట్టకుండా వదిలేశారని, తాము ప్రతి ఒక్క రైతుకూ బీమా కట్టినట్లు చెప్పుకొచ్చారు. రైతు రుణమాఫీ కాకుండా రూ.30 వేల కోట్లు ఇప్పటికి వరకూ ఖర్చు చేసినట్లు భట్టి వెల్లడించారు.

### విద్యుత్ బిల్లులు చెల్లించలేదు..!

రైతులకు ఇచ్చే ఉచిత విద్యుత్ కోసం ప్రతి నెలా రూ.11,270 కోట్ల బిల్లులు కడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో విద్యుత్ బిల్లులు కట్టకుండా వదిలేశారని, నిబద్ధత కమిట్మెంట్‌తో తాము పని చేస్తున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు. డిసెంబర్ 28న భూమిలేని నిరుపేదలకు రూ.12 వేలు అందజేయబోతున్నట్లు భట్టి వెల్లడించారు. వారిలా గాలి మాటలు మాట్లాడి ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు తాము మాట్లాడమని అన్నారు. వారు తమ సోషల్ మీడియాలో తప్పుడు రాతలు రాసినంత మాత్రానా ప్రజలు నమ్మరని ఆయన చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇందిరమ్మ ఇళ్ల కింద ప్రతి ఇంటికీ రూ.5 లక్షలు ఇవ్వబోతున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి వెల్లడించారు.

## ఆమెరికాకు మాజీ సీఎం కేసీఆర్ !



హైదరాబాద్, డిసెంబర్ 15: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ అమెరికా పర్యటనకు తొలిసారి వెళ్లనున్నారు. ఉద్యమ సమయంలోనే కాదు.. పదేళ్ల పాటు ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగారు. ఏ రోజు ఆయన యూఎస్ వెళ్లిన దాఖలాలు లేవు. దీంతో కేసీఆర్ యూఎస్ పర్యటన ఆసక్తి రేపుతోంది. ఆయన విదేశీ పర్యటనపై పార్టీ కేడర్‌లో సైతం జోరుగా చర్చ జరుగుతోంది. కానీ ఇంకా ఆయన ఎప్పుడు వెళ్లేది ఇంకా ఖరారు కాలేదని సమాచారం. అటు కేసీఆర్ బంధువులు, కేటీఆర్ ఫ్యామిలీ నుంచి కానీ కేసీఆర్ పర్యటనను ఇంకా ధృవీకరించలేదు. కానీ పార్టీ వర్గాల్లో మాత్రం భారీ చర్చ జరుగుతోంది. అమెరికాలోనే ఆయన దాదాపు రెండు నెలల పాటు ఉంటారనే ప్రచారం పెద్ద పెట్టున సాగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైంది. దీంతో నాటి నుంచి కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితమయ్యారు. ఇంకా చెప్పాలంటే.. పార్టీ కార్యక్రమాల్లోనే కాదు.. ప్రజా సమస్యలపై సైతం ఆయన స్పందించిన దాఖలాలు అయితే లేవన్నది రాష్ట్ర ప్రజల ఉవాచ. అయితే ప్రజా సమస్యలపై అయితేనేమీ.. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై పోరాటం అయితేనేమీ కేవలం మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులే చేస్తున్నారు. మరోవైపు కేసీఆర్.. ఫామ్ హౌస్ నుంచే పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్నట్లు ఓ చర్చ సైతం సాగుతోంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి కేసీఆర్ ప్రజల్లోకి వస్తారంటూ పార్టీలో అంతర్గతంగా ఓ ప్రచారం సాగుతోంది. అలాంటి వేళ కేసీఆర్.. యూఎస్‌కు ప్రయాణం అవుతున్నట్లు ప్రచారం సాగుతోంది. మరి ఆయన యూఎస్ వెళ్లితే.. రెండు నెలలు ఉంటారని తెలుస్తుంది. మరి ఆయన ఎప్పుడు వెళ్తారనేది మాత్రం ఫిక్స్ కాలేదు. ఇంకోవైపు కేటీఆర్ కుమారుడు హిమాన్ష్ యూఎస్‌లో ఉన్నత విద్యను అభ్యసిస్తున్నారు. ఈ నేపథ్యంలో మనవడితో కొన్ని రోజులు గడిపేందుకు కేసీఆర్ నిర్ణయించారని.. అందుకోసం యూఎస్‌కు ప్రయాణం కడుతున్నారని ఓ చర్చ సైతం సాగుతోంది. ఇక కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో.. హిమాన్ష్ విరాళాలు సేకరించి.. గచ్చిబౌలిలోని ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేసిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా హిమాన్ష్ పై అభినందనలు వెల్లువెత్తిన విషయం విధితమే.

## సంక్రాంతికి పక్కా?

-మొదటిపేజీ తరువాయి

ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్‌ను చంపేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు మంత్రి పదవి ఆశిస్తున్న పలువురు హస్తిన బాట పట్టారు. సామాజిక సమీకరణలకు కేబినెట్‌ల్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. కేబినెట్ బెర్తుల భర్తీలో పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి కూడా కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఆమె కూడా కొందరి పేర్లు సిఫారసు చేశారని సమాచారం. సీనియరుల, సీఎం, ఇన్‌చార్జి తమ తమ పేర్లతో ఢిల్లీ చేరుకున్నారు. ఇప్పుడు ఎవరి జాబితాకు హైకమాండ్ ఆమోదం తెలుపుతుందన్న టెన్షన్ నెలకొంది. మరోవైపు కేబినెట్ విస్తరణకు నల్గొండ నేతలు అడ్డు పడుతున్నట్లు తెలిసింది. నల్గొండ జిల్లా నుంచి ప్రస్తుత ఏబినెట్‌లో ఒకే సమాజికవర్గం నేతలు ఉన్నారు. కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రులుగా ఉన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి కూడా ప్రయత్నం చేస్తున్నారు. ఈనేపథ్యంలో కేబినెట్ విస్తరణను ప్రభావితం చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఉమ్మడి నల్గొండ జిల్లా ఎమ్మెల్యేలు కూడా కారణం. ఈ నేపథ్యంలో అధిష్టానం కూడా ఈ విషయంపై దృష్టిసారించింది. మరోవైపు తాజా విస్తరణలో హైదరాబాద్, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు ప్రాధాన్యం దక్కే అవకాశం ఉంది.

## పర్యావరణహితంలో సింగరేణికి మరో ప్రతిష్టాత్మక అవార్డు

**సింగరేణి :** పర్యావరణహిత, సుస్థిర మైనింగ్ తో పాటు సంప్రదాయేతర విద్యుత్ రంగంలో విశేషమైన సేవలు అందిస్తున్నందుకు సింగరేణికి జాతీయ స్థాయిలో మరో ప్రతిష్టాత్మక ఎనర్షియా ఫౌండేష న్ అవార్డు దక్కింది. భారత దేశం, దక్షిణాసియాలో సుస్థిర ఇంధన, పునరుద్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తున్న సంస్థలను ఎనర్షియా ఫౌండేషన్ ప్రతీ ఏడాది పురస్కారాలను అందజేస్తుంది. ఈ ఏడాది 'ఇండియాస్ బెస్ట్ అండ్ మోస్ట్ సస్టేనబుల్ కోల్ మైనింగ్ ఆపరేటర్ విత్ రెన్యూవబుల్ ఎనర్జీ అడాప్షన్' కేటగిరీలో సింగరేణిని అత్యుత్తమ సంస్థగా ఎంపిక చేసినందుకు గాను సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్ బలరామ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 20న విశాఖపట్నంలో అవార్డుల ప్రదానం జరుగనుందని అవార్డు కమిటీ జ్యూరీ కన్వీనర్ ఆర్.త్యాగరాజన్ అయ్యర్ పేర్కొన్నారు. ఎనర్షియా వారు ప్రకటించిన జాతీయ స్థాయి అవార్డు సింగరేణి సంస్థ చేపడుతున్న పర్యావరణహిత చర్యలకు గుర్తింపు వంటిదని సీఎండీ ఎన్. బలరామ్ అన్నారు. సింగరేణి సంస్థ ఈ స్ఫూర్తితో తన పర్యావరణ చర్యలను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తూ ముందుకు పోతుందని తెలిపారు.

# సంపాదకీయం

## మళ్లీ ఎన్నికలు తప్పవా

దేశంలో రాజకీయ వ్యవస్థ అన్నింటికి ఆటంకంగా మారుతోంది. ఒకప్పుడు చాలా దేశాలకన్నా ముందు ఉన్న మన దేశం.. ఇప్పుడు మాత్రం వెనుకబడింది. దీనికి కారణం రాజకీయాలు.. తరచూ ఎన్నికలు జరగడమే. ఒప్పుడు వెనుకబడిన చైనా.. ఒకే పార్టీ అధికారంలో ఉండడంతో అభివృద్ధిలో దూసుకుపోతోంది. దీంతో మన దేశ అభివృద్ధికి ఆటంకం రాజకీయాలే అని చాలా మంది భావిస్తున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ కూడా దీనినే నమ్ముతున్నారు. ఈ క్రమంలోనే వన్ నేషన్, వన్ ఎలక్షన్‌ను తెరపైకి తెచ్చారు"వన్ నేషన్ వన్ ఎలక్షన్" అమలు కోసం రాజ్యాంగాన్ని సవరించడానికి కనీసం ఆరు బిల్లులు పాస్ చేయాల్సి ఉంటుందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అయితే దానికి ప్రభుత్వానికి పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ అవసరం ఉంటుంది.పార్లమెంటు ఉభయ సభల్లో ఎన్‌డీఏకు సాధారణ మెజారిటీ ఉన్నప్పటికీ, ఏ సభలోనూ మూడింట రెండొంతుల మెజారిటీ సాధించడం చాలా కష్టతరమైన పనే చెప్పాలి. జమిలి ఎన్నికలకు సంబంధించి గతంలో కోవింద్ కమిటీ సిఫార్సు చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతోన్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. కేంద్రం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీని కోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు సమాయత్తం అవుతోంది. మొత్తం 2 దశల్లో ఎన్నికలు జరగనుండగా.. తొలి దశలో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు.. అవి పూర్తైన 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీని కోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితా ఉపయోగించనున్నారు.జమిలి ఎన్నికలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతోన్న వేళ.. దీనిపై ఏకాభిప్రాయం సాధించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. విస్తృత సంప్రదింపుల కోసం జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఈ బిల్లుకు సిఫార్సు చేయాలని సర్కారు యోచిస్తున్నట్లు సమాచారం. దీని ద్వారా వివిధ రాష్ట్రాల శాసనసభ స్పీకర్లతోనూ సంప్రదింపులు జరిపేందుకు ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అన్ని భాగస్వామ్య పక్షాలకు అవకాశం కల్పించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. పార్లమెంట్ నుంచి పంచాయతీ వరకూ అన్ని ఎన్నికలనూ ఒకేసారి నిర్వహించడంపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో రూపొందించిన నివేదికను భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు ఈ ఏడాది మార్చిలో అందించారు. అనంతరం కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులకు కేంద్ర మంత్రివర్గం ఈ సెప్టెంబరులోనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజా పార్లమెంట్ సమావేశాల్లోనే ఈ బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టాలని భావిస్తోన్న ప్రభుత్వం.. తాజాగా కేంద్ర కేబినెట్‌లో ఆమోద ముద్ర వేసింది.దేశవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికల ప్రతిపాదనలను 30కి పైగా పార్టీలు సమర్థించగా.. కాంగ్రెస్ సహా 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. అయితే, ఈ ప్రతిపాదన ఆచరణాత్మకమైనది కాదని కాంగ్రెస్ పేర్కొంటోంది. తమ పార్టీ జమిలి ఎన్నికలకు మద్దతివ్వడం లేదని, ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే ఎప్పుడు అవసరమైతే అప్పుడు ఎన్నికలు నిర్వహించాలని వాదిస్తోంది. ఇక ఎన్నికల వ్యయం పెరుగుతుండడంతో నేతలు అక్రమాలు, అవినీతికి పాల్పడుతున్నారు. అడ్డదారులు తొక్కుతున్నారు. ఎన్నికల కోసమే డబ్బులు పోగుచేసుకుంటున్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు ఎన్నికయ్యే నేతల్లో చాలా మంది ఇప్పుడు సంపాదనే లక్ష్యంగా పోటీ పాలన సాగిస్తున్నారు. దీంతో రాజకీయాలు కాస్ట్‌లీ అయిపోయాయి. దీంతో నేతలు అవినీతి సొమ్మునే ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నారు. 2024 పార్లమెంటు ఎన్నికలు ముగిసిన ఆరు నెలల్లోనే ఐదు రాష్ట్రా?టల్లో ఎన్నికలు జరిగాయి. మరో రెండు నెలల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఆ తర్వాత బిహార్, ఆ తర్వాత మరో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ పరిస్థితి మార్చాలని మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. అందులో భాగంగానే వన్ నేషన్, వన్ ఎలక్షన్ నిర్వహించాలని నిర్ణయించింది. ఇందుకు ప్రత్యేక కమిటీ వేసి నివేదిక కోరింది. కమిషన్ అన్ని పార్టీలతో చర్చించి నివేదిక అందించింది. తాజాగా వన్ నేషన్, వన్ ఎలక్షన్‌కు కేబినెట్ ఆమోదం లభించింది. ఇక పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేయడమే తరువాయి.దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడానికి రాజ్యాంగం సవరించాల్సి ఉంటుంది. సుమారు 18 సవరణలు అవసరమని కమిషన్ సూచించింది. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు జమిలీ ఎన్నికలే జరిగేవి. కానీ ప్రభుత్వాలు కూలిపోవడం, రాజకీయ అనిశ్చితితో ముందస్తు ఎన్నికలకు వెళ్లడం, ప్రభుత్వాలు రద్దు చేయడం వంటివి జరుగుతున్నాయి. దీంతో ఏ రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయో తెలియడం లేదు. ఫలితంగా దీనిని సరిచేయాలంటే 18 రాజ్యాంగ సవరణలు చేయాల్సి ఉంటుంది. ముందు కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాల పరిమితిని తగ్గించాలి.రాజ్యసభలోని 245 సీట్లలో ఎన్డీఏకు 112, ప్రతిపక్ష పార్టీలకు 85 ఉన్నాయి. మూడింట రెండొంతుల మెజారిటీకి ప్రభుత్వానికి కనీసం 164 ఓట్లు అవసరం.లోక్‌సభలో కూడా 545 సీట్లకు గాను ఎన్‌డీఏకు 292 సీట్లు ఉన్నాయి. మూడింట రెండు వంతుల మెజారిటీ మార్క్ 364 వద్ద ఉంది. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల విధానం వల్ల సమయం, డబ్బు, శ్రమ వృథా అవుతోందని ప్రభుత్వం కొంతకాలంగా ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించాలని ఎన్డీఏ సర్కార్ కంకణం కట్టుకుంది. అంటే.. జమిలి ఎన్నికల పట్ల వైసీపీ సానుకూలంగా ఉన్నట్టు స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో.. జగన్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసే పనిలో పడ్డారు. అటు కేడర్ కూడా గతంలో పోలిస్తే.. కాస్త యాక్టివ్ అయ్యింది. జమిలి ఎన్నికలు జరిగితే తప్పకుండా మేలు జరుగుతుందని వైసీపీ భావిస్తోంది.ఇక టీడీపీ విషయానికొస్తే.. జమిలిపై ఇప్పటివరకు ఆ పార్టీ స్పందించలేదు. అదే సమయంలో.. జమిలి వస్తే ఎంతోకొంత నష్టం జరగొచ్చని ఆ పార్టీ నేతలు భావిస్తున్నట్టు సమాచారం. 2024 ఎన్నికల సమయంలో ఉన్న ఊపు, వైసీపీపై కోపం.. జమిలి ఎన్నికలు జరిగే నాటికి ఉంటుందా అనే చర్చ టీడీపీ వర్గాల్లో జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఒకవేళ బీజేపీ అనుకున్నట్టు జరిగితే.. 2027 మార్చి తర్వాత ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది. అప్పటికీ పరిస్థితి ఇలానే ఉంటుందా అని టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. జమిలి ఎన్నికలకు దేశంలోని 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఎదుట 47 పార్టీలు వాదనలు వినిపించాయి. ఇండియా కూటమిలోని పలు పార్టీలు జమిలిని వ్యతిరేకిస్తున్నాయి. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతోపాటే స్థానిక ఎన్నికలనూ నిర్వహించాలని రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఇందుకోసం రెండు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టాలని సూచించింది.అయితే స్థానిక ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి కేంద్రం పక్కనబెట్టింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సిన అవసరం లేదని నిపుణులు చెబుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలనూ వాటితో కలిపి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణ, 50 శాతం రాష్ట్రాలు ఆమోదం తెలపాల్సి ఉంటుందని అంటున్నారు.కొన్నిసార్లు అనేక దశల్లో జరిగే రాష్ట్ర ఎన్నికలను నిర్వహించడంలో పోల్ కమిషన్ ఎదుర్కొంటున్న లాజిస్టికల్ సవాలును ఎత్తి చూపుతూ ప్రతిపక్షం ఈ ఆలోచనను సరికాదని విమర్శిస్తుంది. ఆలోచన బాగుంది కానీ ఆచరణ కూడా బాగుండాలి. అనిశ్చితి ఉంటే ఏం చేయాలి, ప్రభుత్వాలు మధ్యలో కూలితే ఏమవుతుంది అన్నది కూడా స్పష్టత ఇవ్వాలి. సంకీర్ణాలు వస్తే పరిస్థితి ఏంటి అన్నది కూడా తెలియాలి. ఇందుకు జనంలో అవగాహన రావాలి. వీటిపైనే వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ విధానం సక్సెస్ అవుతుందా లేదా అన్నది ఆధారపడి ఉంటుంది.

# అస్తిత్వ అవస్థల్లో ఆదివాసీలు



తెలంగాణలో, రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ భూభాగం 17,352 చదరపు కి.మీ. ఉంది. అందులో కోయ, గోండు, కొలాం, పర్ధాన్, తోటి, ఆంధ్, నాయక పోడ్, చెంచు, మన్నేవార్, కొలవార్ లాంటి ఆదిమ తెగలు దట్టమైన అడవులలో, గోదావరి, కృష్ణ నదీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటున్నాయి. అందులో సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ)లు ఉట్నూరు (అదిలాబాద్) ఏటూరు నాగారం (ములుగు) భద్రాచలం (భద్రాద్రి కొత్తగూడెం) మన్ననూరు (నాగర్ కర్నూల్)లలో ఆదివాసుల అభివృద్ధి కోసం పనిచేస్తున్నాయి. ఇవి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కలయికలో గిరిజన అభివృద్ధి కోసం 1976లో దేబర్ కమిషన్ సూచించిన విధంగా ఏర్పడిన సంస్థలు. వీటికి స్వయంప్రతిపత్తి అధికారాలు, ప్రత్యేక నిధులు, విధి విధానాలతో ఈ భూభాగంలో జీఓ 57 ప్రకారం సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ అమలులో ఉంటుంది. ప్రభుత్వ జనరల్ చట్టాలు జీవోలు ఈ ప్రాంతంలో చెల్లవు. ఈ షెడ్యూల్ ప్రాంతపు భూభాగం ప్రత్యేకంగా పరిపాలించాల్సిన ప్రాంతమే కానీ ఆ పరిస్థితులు లేవు. ఆదివాసీలకు ఐటీడీఏ ద్వారా అందించాల్సిన పరిపాలన చిన్న జిల్లాల ఏర్పాటుతో కలెక్టర్ పరిధిలోకి వెళ్లిపోయింది. ఐటీడీఏల ప్రాంతాలు 6 జిల్లాలుగా విడిపోయి గిరిజన అభివృద్ధికి ఏమైనా చేయాలి అంటే ఆరు జిల్లా కలెక్టర్ల అనుమతి అవసరం అయి, ఏజెన్సీ ప్రాంతం స్వరూపం పరిపాలనాపరంగా మారిపోయింది. ఈ పరిస్థితి రావద్దు అని గతంలో జిల్లాల పునర్విభజన ????సందర్భంలో ఆదివాసీ ప్రాంతాలకు ప్రత్యేక జిల్లాలు అడిగినా కానీ రాజకీయ కుట్రలతో ఆదివాసీ భూభాగాలను ముక్కలు చింపిన ఇస్తరి చేశారు. గోండులు 6 జిల్లాలుగా, కోయలను 8 జిల్లాలుగా విభజన చేసారు. ఇక్కడి అధికారులు ఐటీడీఏ పరిధిలో కాకుండా కలెక్టర్ పాలనలో ఏజెన్సీ చట్టాలను పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. నాడు 32 సెక్టార్లతో కళకళలాడిన ఐటీడీఏ నేడు బోసిపోయింది. ఒకనాడు 100 కోట్ల బడ్జెట్ ఉండేది, నేడు ఐదు కోట్లకు దిక్కులేనిస్థితి. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం పరిపాలన, న్యాయవ్యవస్థ అంతా కూడా ప్రాజెక్టు అధికారి కంట్రోల్లో పనిచేయాలి కానీ, ఆ పరిస్థితి లేదు. షెడ్యూల్ 5(1) ప్రకారం ఈ ప్రాంత ఉద్యోగాలన్నీ రాజ్యాంగంలో ఆర్టికల్ 342 అనుసరించి 1950 కన్నా ముందు షెడ్యూల్ ప్రాంతంలో స్థిరనివాసం కలిగిన తెగలకి ఇవ్వాలి. దీని ఆధారంగా 29 శాఖలకు 29 రకాల జీఓలను చేస్తూ 155 రకాల ఉద్యోగాలను ఈ ప్రాంతంలో షెడ్యూల్ ట్రైబ్‌కు రిజర్వ్ అయ్యాయి. షెడ్యూల్ ప్రాంతంలో ఖాళీలను గుర్తించి నోటిఫికేషన్ వేసి, ఏజెన్సీ ప్రాంతంలో ఐటీడీఏనే ఉద్యోగాల భర్తీ ప్రక్రియ నిర్వహించాలి, ఉద్యోగస్తుల బదిలీలు, ప్రమోషన్లు ఇక్కడే చేయాలి, ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ ద్వారా విద్య సంరక్షణ చేయాలి. తెలంగాణ రాష్ట్రం వచ్చేవరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇదే విధానం కొనసాగింది. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కి రాష్ట్రవ్యాప్తంగా నోటిఫికేషన్ అప్పజెప్పడం, స్వయం ప్రతిపత్తి కలిగిన ఇంకా కొన్ని శాఖలకు అప్పచెప్పటం మూలంగా ఆ సంస్థలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న షెడ్యూల్ ప్రాంత జీఓలను పరిగణనలోకి తీసుకోవటం లేదు. కొత్తగా వచ్చిన జోనల్ విధానంలో జీఓ 317 ప్రకారం ప్రతిశాఖ ఏజెన్సీ ప్రాంత జీవోలను పరిగణలోకి తీసుకోకుండా జనరల్ నోటిఫికేషన్ ఇవ్వడంతో షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసీలకు రావాల్సిన ఉద్యోగాలన్నీ మైదాన ప్రాంత వాసులకి పోతున్నవి. ఆదివాసీ వర్సెస్ లంబాడీ సమస్య ఇంకా అలానే ఉంది. అసంఖ్యాక లంబాడీలు మహారాష్ట్ర (బీసీ), ఛత్తీస్‌గఢ్ (ఎస్సీ), కర్ణాటక(ఎస్సీ), రాజస్థాన్(ఓసీ)ల నుంచి లక్షలాదిగా వలసలు వచ్చి ఆదివాసీల రిజర్వేషన్లను దోచుకుంటున్నారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, రంగాల్లో వీరి కారణంగా ఆదివాసీలకు అన్యాయం జరుగుతోంది. ఇటీవల సుప్రీంకోర్టు ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ రాష్ట్రాలు చేసుకోవచ్చు అని తీర్పు ఇచ్చింది. కానీ, వర్గీకరణకు ఆదివాసీలు సుముఖంగా లేరు. ముందుగా లంబాడి అక్రమవలసలని నిర్ధారణ చేయటం కోసం ఒక కమిషన్ నియమించి, వాస్తవాలను తేల్చాలి. నల్లమలలో చెంచులది దీనగాథ. చెంచులకు ఇల్లు లేని, గ్రామాలకు హోదా లేని పరిస్థితి. సరైన రోడ్లు, వైద్యం, విద్య, కరెంటు లేవు. చెంచు పెంటలకు ప్రత్యేక గ్రామ గుర్తింపు లేదు. ఆదివాసీ ప్రాంతాలనుంచి గోదావరి నీటి దోపిడీ యథేచ్ఛగా సాగిపోతోంది. దేవాదుల, తుపాకుల బ్యారేజిల నుండి మైదాన ప్రాంతాల్లోని పదమూడున్నర లక్షల ఎకరాలకు నీరు తరలించుకుపోయారు కానీ గోదావరి ఒడ్డున ఉన్న ఆదివాసీలకు చుక్క తాగునీరు లేదు, ఎకరం పంటకు సాగునీరు లేదు. ఆదివాసీలు నేటికీ వర్షాధార పంటలపైనే ఆధారపడి జీవించాల్సి వస్తున్నది. ఐటీడీఏల నిర్వీర్యం, ఆదివాసీ భూభాగాలను ముక్కలు చేసి చిన్న జిల్లాలను సృష్టించడం, షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాల దోపిడీ, ప్రకృతి వనరుల పరాయీకరణ, ఆదివాసీల స్వయం పరిపాలన సమస్య ఇత్యాది అంశాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలి. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి, ఐటీడీఏ ద్వారానే షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలు భర్తీ కావాలి. ఐటీడీఏలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి. సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్ జీవో 57 అమలు చేయాలి. ట్రైబల్ అడ్వైజరీ కమిటీ ఏర్పాటు చేయాలి. 1949 ఎల్విన్ కమిషన్ నుండి, రాజ్యాంగం అమలు మొదలుకొని, 2014 వరకు కూడా ఐదవ షెడ్యూల్, 1/70, %ాా=%, పీసా చట్టం, ఐటీడీఏల ఏర్పాటు వంటివి అన్నీ చేసింది అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వాలే. గతాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి ప్రభుత్వమూ ఆదివాసీల పక్షాన నిలవాలి.

# తెగలూ పగలూ తెగని మణిపూర్ సమస్య!

ఏదో ఒక తత్వంలేని రాజకీయమే లేదు. అది సంకుచితమైతే చాలా ఇబ్బంది. ఇక అది మతం, తెగ చుట్టూ తిరిగేదైతే మరింత ఇబ్బంది. ఆ ఇబ్బంది తెచ్చే అనర్థం ఇంతనీ చెప్పలేం. మణిపూర్ హింసాకాండను ఈ కోణం నుంచి చూస్తేనే అర్థం చేసుకోగలం. మతం, ప్రాంతం, తెగ పునాదిగా రాజకీయాలను నడపటం నిప్పుతో చెలగాటమనటానికి దశాబ్దాలుగా రగులుతున్న అక్కడి వైషమ్యాలే నిదర్శనం.

మతం, ప్రాంతం, తెగ, భాషలనేవి ప్రజల అస్తిత్వాలే. కాదనలేం. ఇవి కొనసాగాలని కోరుకోటాన్ని తప్పుపట్టలేం! అస్తిత్వాల రక్షణ పోరాటాల్లో సందర్భాన్ని బట్టి ఏదో ఒక పక్షం వైపున న్యాయమూ ఉండొచ్చు. దాన్నీ కాదనలేం. ఆ సహేతుకతనూ విస్మరించలేం. కానీ విశాల ఆధునిక దృక్పథాన్ని విస్మరించి అస్తిత్వాలనే పట్టుకుని వేలాడితే రాజకీయాలూ సంకుచితమవుతాయి. అస్తిత్వ అనుకూల వాదనల్లో ద్వేషంపాళ్లు పెరగటమూ అందుకే జరుగుతోంది. ప్రజాస్వామిక ప్రవర్తన పడిపోవటమూ కనిపిస్తోంది. మణిపూర్‌లో మూడు ప్రధాన జన సమూహాలైన మెయిటీలు, కుకీలు, నాగాలు సంకుచిత అస్తిత్వ రాజకీయాలపై ఆధారపడి సంఘర్షించినప్పుడల్లా హింస పెట్రేగింది. ఏదో ఒక సమూహానికి అపరిమిత అధికారం తోడైతే పరిస్థితి మరింత విషమిస్తుంది. మెయిటీలు మణిపూర్‌లో అధిక సంఖ్యాకులు. జనాభాలో 53 శాతం వారే. వారు అనుసరించేది వైష్ణవ హిందూమతం. సారవంతమైన మైదాన భూములపై వారిదే ఆధిపత్యం. వ్యాపారాలు, పరిశ్రమలు, సేవలు, ఉద్యోగాలు, భవన నిర్మాణం, ప్రసారసాధనాలు... ఇవీ అవీ అని కాదు... ఆధునిక ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అన్ని రంగాల్లోనూ మెయిటీలదే పైచేయి. రాజకీయాల్లో వారికి తిరుగులేదు. రాజకీయ పదవుల్లో కుకీలు, నాగాలు వారి దరిదాపులకు రాలేరు. దేశంలో ఏదో ఒక రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఒకే కులం వారు ఉండి.. ఆర్థికరంగంపై ఆధిపత్యాన్ని నెలకొల్పు కుని, మతపరంగా సంఘటిత శక్తిగా వ్యవహరిస్తూ, నిరం తరం సాంస్కృతికంగా తమని తాము ఉన్నతులుగా భావించు కుంటూ, రాజకీయ బలం చేజారకుండా పావులు కదుపుతుం టే ఎటువంటి పరిస్థితి తలెత్తుతుంది! దాన్ని మనం కలలో కూడా ఊహించలేం! కులవ్యవస్థను ఎంతగా తిట్టుకున్నా ఏ రాష్ట్రంలోనూ, ఏ ప్రాంతంలోనూ ఒక కులానికి 50 శాతం సంఖ్యా బలాన్ని అది కల్పించలేదు. 20శాతం ఓట్లున్న కులాలు ఒకటి రెండుంటేనే గొప్ప! ఒకవేళ ఉన్నా వాటి బలం ఒకచోట గాక అక్కడక్కడా చెల్లాచెదురై ఉంటుంది. ఏ కులానికి సంఖ్యాపరమైన ఆధిపత్యాన్ని ఇవ్వని ఈ వ్యవస్థే మన ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా కొందరు పాశ్చాత్య మేధావులు భావించారు. ఏ రకంగా చూసినా ఒక కులానికి 20 శాతం ఆధిపత్యం ఎక్కడా ఉన్నట్లు కనిపించదు. కానీ కుకీ లు, నాగాలు మాత్రం మణిపూర్‌లో 50 శాతం పైగా ఆధిప త్యాన్ని చూస్తున్నామని భావిస్తున్నారు. అంతటి ఆధిపత్యం ఉన్న వాళ్లు వినయం ప్రదర్శిస్తూ వివేక దృష్టితో అభివృద్ధి ఫలాలు సమాజంలో ఇతర వర్గాలకు కొంతైనా చేరే ఏర్పాట్లను చేస్తే పరిస్థితి వేరేలా ఉంటుంది. మణిపూర్‌లో అది జరుగుతోందని చెప్పలేం. బలమైన వర్గాలు ఆధిపత్య ప్రదర్శన లు చేసినా చేయకపోయినా... మితిమీరిన అసమానతలు వైషమ్య భావనలను పెంచుతాయి. చట్టబద్ధ పద్ధతుల్లోనే పైకి వచ్చామన్న భావన పైవర్గాలకు ఉండొచ్చు. పోటీ ప్రపంచంలో ప్రతిభతో నెగ్గామనే సిద్ధాంత ఊతమూ ఉండొచ్చు. అసమానతలు ఎంత పురాతనమైనవో వాటిని ప్రశ్నించే చరిత్రా అంతే పురాతనమైంది. తెగల అస్తిత్వంతో మమేకమయ్యే భావన బలంగా ఉన్నచోట తేలికగా సంఘటితమయ్యే అనుకూలతా ఉంటుంది. అట్లా ఉన్నచోట సంపదలో సముచిత వాటాలను ఆయుధబలంతో పొందాలన్న ప్రయత్నాలూ ఎక్కువగా ఉంటాయి. మణిపూర్‌లో నిరంతరం కాకపోయినా చాలా సందర్భాల్లో జరుగుతున్న చరిత్ర అదే! మణిపూర్ మారణహోమాలను తరచి చూస్తే కనిపించేది ఈ దృశ్యమే. మెయిటీలు అక్కడి జనాభాలో 53 శాతం ఉన్నా వారు ప్రధానంగా ఉండేది ఇంఫాల్ (6 జిల్లాలు) లోయలోనే. దీని విస్తీర్ణం 10 శాతం మాత్రమే. మిగతా 90 శాతం (10 జిల్లాలు) కొండ ప్రాంతాలే. కుకీలు(16శాతం), నాగాల (20 శాతం) నివాసం అక్కడే. ముస్లింలు 8.4 ఉంటారు. కుకీలు, నాగాలు ప్రధాన తెగలైనా వీటిల్లో చేరే అన్ని తెగలను లెక్కిస్తే మొత్తం 33కు పైనే ఉంటాయి. ఇక పోరాట మార్గం పట్టిన మిలిటెంట్ గ్రూపులు 30కు పైగా ఉన్నాయి. అంటే సగటున ఒక లక్షకు ఒక మిలిటెంట్ గ్రూప్ ఉన్నట్లు! మొత్తం జనాభానే 32 లక్షలకు కాస్త అటుఇటుగా ఉంటుంది. ప్రతి మిలిటెంటు గ్రూపూ ఏదో ఒక ప్రధాన తెగ, ఉపతెగ అస్తిత్వాల రక్షణకు పోరాడేవిగా ప్రకటించుకున్నాయి. మెయిటీ, కుకీ, నాగాలుగా వర్గీకరించి ప్రజలను పిలవటం ఇప్పుడు సాధారణమైనా ఒకప్పుడు పలు తెగలను విడివిడిగానే పిలిచేవారు. బ్రిటిష పాలకులు తమ పాలనా సౌలభ్యం కోసం సన్నిహితంగా ఉన్న తెగలను కలిపేసి పెద్ద సమూహాలుగా వర్గీకరించారు. నాగాలు, కుకీల జాబితాలో చాలా తెగలను అలాగే కలిపేశారు. వైష్ణవాన్ని అనుసరించే తెగలను మెయిటీలుగా వర్గీకరించారు. ఏకీకరణ బాగా జరిగి మెయిటీల్లో ఐక్యత బాలా బలపడింది. కులాలను కృత్రిమంగా వర్గీకరించి వందల ఏళ్ల నుంచి అవి స్థిరంగా ఉన్నట్లుగా ఎలా నమ్మేటట్లు చేయ గలిగారో ఈశాన్య భారత తెగల విషయంలోనూ అలాగే చేశా రు. జనాభా లెక్కలతో కులాలకు కొత్త బలాన్ని బ్రిటిష పాలకు లు కలగచేశారన్న వాదనా ఉంది. ఎన్నికల రాజకీయాలు కులాల అస్తిత్వాలను ఇంకా గట్టిపరచాయి. మిలిటెంట్ గ్రూపుల్లో కుకీ, నాగాలతో పాటు మెయిటీలు కూడా ఉన్నారు. ఒక దశలో కుకీల్లో 22 మిలిటెంట్ గ్రూపులు ఉంటే మెయిటీల్లో 10, నాగాల్లో 2 ఉండేవి. ఈ మిలిటెంట్ గ్రూప్‌ల్లో ఇప్పటికీ కొన్ని కొనసాగుతున్నాయి.

కమ్యూనిస్టు భావజాలంతో ప్రేరణ పొందినవి కూడా వీటిల్లో ఉన్నాయి. లెనిన్ ప్రతిపాదించిన జాతుల స్వయంనిర్ణయాధికార సిద్ధాంతం అందుకు కారణం. మణిపూర్ తెగల సంఘర్షణకు చాలా చరిత్ర ఉంది. దాని వెనుక భూముల కోసం ఆరాటాలూ ఉన్నాయి. ప్రాంతాలపై ఆధిపత్యాల కోసం పెనుగులాటలూ ఉన్నాయి. ఉద్యోగాల్లో విద్యా సీట్లల్లో వాటాలు కాపాడుకోవాలన్న వ్యూహాలూ ఉన్నాయి. కిందటి ఏడాది మే నెల నుంచి మెయిటీలు%–%కుకీల మధ్య మొదలైన హింసకు రిజర్వేషన్ల వ్యవహారంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశమే ప్రధాన కారణమైంది. మెయిటీలు తమను ఎస్టీల్లో చేర్చాలని 40 ఏళ్ల నుంచి డిమాండు చేస్తున్నారు. ఆ మేరకు కేంద్రానికి సిఫార్సుచేస్తూ నివేదికను పంపాలని రాష్ట్రాన్ని ఆదేశించాలని మెయిటీలు పిటీషను వేశారు. హైకోర్టు ఆ మేరకు ఆదేశాలు ఇవ్వటంతో కుకీలు, నాగాలు భగ్గుమన్నారు. కొండ ప్రాంతాల్లో గిరిజనేతరులు భూములు కొనటంపై నిషేధం ఉంది. 10 శాతం భూభాగంలో 50 శాతానికి పైగా జనాభా సర్దుకోవటం కష్టమనే వాదనను మెయిటీలు ఎప్పటి నుంచో చేస్తున్నారు. ఒకప్పుడు తామూ ఎస్టీలుగానే ఉన్నామనీ దాన్ని పునరుద్ధరణను మాత్రమే కోరుతున్నామని మెయిటీలు చేస్తున్న వాదనను అంగీకరిస్తే మణిపూర్ సామాజిక స్వరూపమే మారిపోతుంది. మెయిటీలకు కొండ ప్రాంతాల్లో భూములను కొనుగోలు చేసే అవకాశం లభిస్తుంది. ఇక మెయిటీలను 1995లోనే ఓబీసీలుగా గుర్తించారు. రెండు ఉపతెగలను కూడా 1956లోనే ఎస్సీల జాబితాలో చేర్చారు. హైకోర్టు తీర్పు వ్యతిరేక ఆందోళనల్లో హింస తలెత్తటానికి కుకీల్లో, నాగాల్లో ఎప్పటి నుంచో మెయిటీలకు వ్యతిరేకంగా గూడు కట్టుకున్న ఆగ్రహమే ప్రధాన కారణం. తమ ప్రాబల్యం ఉన్న ప్రాంతాలతో ప్రత్యేక రాష్ట్రం చేయాలన్న డిమాండును కుకీలు ఎప్పటి నుంచో చేస్తూనే ఉన్నారు. కనీసం ప్రత్యేక పాలనా ప్రాంతాన్నైనా ఏర్పాటుచేసి స్వయంప్రతిపత్తి ఇవ్వాలనే డిమాండుతోనూ ఆందోళనలు చేశారు. బీరెన్‌సింగ్ ముఖ్యమంత్రి (2017) అయిన నాటి నుంచి నల్లమందు తయారీలో ఉపయోగించే గసగసాల సాగుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున చేపట్టిన చర్యలు కూడా వివాదమయ్యాయి. కుకీలతో సోదర సంబంధం ఉన్న మయన్మార్ తెగలు రాష్ట్రంలో చొరబడుతున్నాయని బీరెన్‌సింగ్ ఆరోపించారు. అడవుల్లో సర్వేలు నిర్వహించి ఆక్రమణదారుల్ని భూముల నుంచి తొలగించారు. అన్ని అక్రమ కార్యకలాపాల్లో కుకీల పాత్రే ఎక్కువనే రీతిలో పలుచోట్ల చేసిన వ్యాఖ్యలు మరింత అగ్గిని పుట్టించాయి. బీరెన్ ప్రతి మాటా చేతా తమకు వ్యతిరేకంగా ఉన్నట్లుగా కుకీలు భావించారు. అడవుల్లో కొత్త ప్రాంతాలకు విస్తరించటం తమ సంప్రదాయ హక్కనీ దీనికి గండికొడుతున్నారన్న కోపం కూడా కుకీల్లో నెలకొంది. తెగల పురాతన గాథలు ఆధారంగా ప్రస్తుతం తాము మెజారిటీగా లేని ప్రాంతాలు సైతం కుకీలు తమకే చెందుతాయని వాదిస్తున్నారు. కుకీలకు నాగాలకు ఒకప్పుడు గొడవ ఇక్కడే మొదలైంది. అందుకే కుకీల ప్రతిపాదనలను నాగాలు తీవ్రంగా వ్యతిరేకించారు.

ఇక నాగాలు కుకీ ప్రాంతాలను కూడా కలుపుకొని దక్షిణ నాగాలాండ్ ఏర్పాటు కోసం ఆందోళనలు మొదలుపెట్టారు. రెండు తెగల మధ్య 1990ల్లో మొదలైన హింసకు వందల మంది చనిపోయారు. వందల గ్రామాలు విధ్వంసమూ అయ్యాయి. వేల ఇళ్లు దగ్ధమూ అయ్యాయి. స్త్రీలపై లెక్కలేనన్ని అత్యాచారాలూ జరిగాయి. నాగాలు కూడా పలు ప్రాంతాలు తమవేనని చెప్పటానికి సంప్రదాయ గాథలపైనే ఆధారపడతారు. కుకీలు, నాగాల ప్రతిపాదన ఏదైనా మెయిటీలు ససేమిరా అంటారు. మొత్తం మీద మణిపూర్ సంఘర్షణలకు భూములపై ఆధిపత్యం, హక్కులే ప్రధాన కారణాలుగా కనపడతాయి. ఆధునిక ఆర్థిక వ్యవస్థ అందించే ఉపాధి అవకాశాలు అంతగా లభించని కుకీలు, నాగాలకు ఉన్న భూములతో పాటు ఊహల్లో ఉన్న భూములను రక్షించుకోవటం అస్తిత్వ సమస్యగా మారిపోయింది. అందుకే ఈశాన్య భారత సంఘర్షణల్లో 50 శాతం మణిపూర్‌లోనే జరిగాయన్న లెక్కలను పూర్తిగా కొట్టేయలేం. ఆందోళన చేస్తున్న వాళ్లని బయటి వాళ్లుగా ముద్రవేయటం సులభం. తెగలకు కుదురు తక్కువ. అనువైన భూముల వైపు అడుగులు వేయటమే వారికి వ్యాపకం. మనం ఘనంగా చెప్పుకొనే అహోం రాజ పాలకులూ వెలుపల నుంచే వచ్చారు. మత, తెగ తత్వాలను తెగేదాకా లాగితే ప్రజాస్వామ్యానికే ప్రమాదం! అధిక సంఖ్యాక మతతత్వమూ దాన్ని రక్షించలేదు. మణిపూర్ నేర్పే పాఠమదే!

# సగరులకు ప్రాధాన్యత కల్పించాలి.







**తెలంగాణ రాష్ట్ర సగర సంగం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర**

**రామాయంపేట,డిసెంబర్15(సూర్యరేఖ)** రాష్ట్రంలో జరిగే ఎన్నికలతో పాటు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సగరులకు ప్రాధాన్యత కల్పించాలని సాగర సంగం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు నాగర్ కర్నూల్ లో జరిగిన సగర సంగం సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.అధిక సంఖ్యలో ఉన్న సగరులకు అన్ని రాజకీయ పార్టీలు సమాన అవకాశాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.తమ కులాన్ని ఈ రాజకీయ పార్టీ అయినా తక్కువ చూస్తే తగిన గుణపాఠం చెప్తామని ఆయన హెచ్చరించారు.తాము ఏ రాజకీయ పార్టీకి శత్రువు కాదని,తమకు ప్రాధాన్యత కల్పిస్తే ఆ పార్టీకి అండగా ఉంటామని ఆయన పేర్కొన్నారు.మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సగరుల కోసం ప్రవేశపెట్టిన జీవోను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.సగరులు ఆర్థికంగా రాజకీయంగా ఉపాధి పరంగా అనేక రకాలుగా నష్టపోవడం జరుగుతుందన్నారు.సంఘం కోసం తాము ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన పేర్కొన్నారు.

# అడిగిన 24 గంటల్లోనే కొల్చారం మండలానికి 108 అంబులెన్స్







**మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**కొల్చారం,డిసెంబర్15(సూర్యరేఖ)** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో శనివారం వివిధ కార్యక్రమాలను ప్రారంభించడానికి వచ్చిన మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి కొండ సురేఖను కొల్చారం మండలం చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి కొల్చారం మండలానికి 108 అంబులెన్స్ మంజూరు చేయాలని కోరారు.అడిగిన వెంటనే 24 గంటలు గడవక ముందే కొల్చారం మండలానికి 108 అంబులెన్స్ మంజూరు చేసినందుకు ఆర్థిక శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖకు కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 108 అంబులెన్స్ కొల్చారం మండలానికి మంజూరు కావడానికి సహకరించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ తిరుమల సువాసిని రెడ్డి,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి,నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారికి కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ తరఫున కొల్చారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# రాజేంద్రనగర్ సర్కిల్ వాసుల కోసం డిటలింగ్








**- డెవిల్స్ ఎక్స్ క్లూజివ్ 2వ బ్రాంచ్ ఏర్పాటు..**

**సద్వినియోగించుకోవాలని నిర్వాహాకుల పిలుపు**

**రాజేంద్రనగర్,డిసెంబర్15** ప్రముఖ బ్రాండ్ కు చెందిన నూతన కార్లు,పురాతన కార్ల సర్వీసింగ్ డేన్టింగ్,మక్విల్ రిప్లేస్ తో పాటు కారుకు సంబంధించిన సర్వీసులో అందుబాటులో ఉన్నాయని నక్మల్ గేహలాత్,బలరాం భాటి,బంకట్ లాల్ బాటి,సౌరబ్ షాజా,సికందర్ ధరాడియాలు అన్నారు.ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగించుకోవాలని సూచించారు.రాజేంద్రనగర్ సర్కిల్ డైరీఫాం పిల్లర్ నెంబర్ 210 వద్ద డిటలింగ్ - డెవిల్స్ ఎక్స్ క్లూజివ్ 2వ బ్రాంచ్ ను రోషన్ లాల్ బాటిను ఏర్పాటు చేశారు.ఈ బ్రాంచ్ ను ఆదివారం నక్మల్ గేహలాత్, బలరాం భాటి,బంకట్ లాల్ బాటి,సౌరబ్ షాజా,సికందర్ ధరాడియా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కస్టమర్ కార్ సర్వీసింగ్ అయ్యేంతవరకు వేచి ఉండడానికి కేఫ్ ఫ్యూయల్ అనే పేరుతో రిఫ్రెష్మెంట్ లు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. వినియోగదారుల కోసం ఈ ఏర్పాటు చేయడం జరిగిందని, అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ దిలీప్ బాటి,స్టోర్ ఫౌండర్ రోషన్ లాల్ భాటి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం..

**మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**కొల్చారం,డిసెంబర్ 15 (సూర్యలేఖ)** రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి.జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు. కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 5,855 మంది అభ్యర్థులకు గాను, 2,868 మంది హాజరు కాగా,2,987 మంది గైర్హాజరు అయ్యారని 5,855. అభ్యర్థులకు గాను,మధ్యాహ్నం సెషన్ లో 2859 పరీక్ష రాయిగా,2,996 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు.ఆది, సోమవారాలలో ఉదయం, మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం




**నిజాంపేట,డిసెంబర్15(సూర్యరేఖ)** మండల కేంద్రంలోఆదివారం పెద్దమ్మ ఆలయ ఆవరణలోగంట స్వామి తాడెం తిరుపతి ఆధ్వర్యంలో చేపట్టిన అయ్యప్పమహా పడిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారన్నారు. గ్రామంలో అయ్యప్ప నామస్మరణ భక్త సంకీర్తనలతో అయ్యప్ప స్వామిని కొలిచామన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ అధికారుల ఇంటింటి సర్వే.




**నిజాంపేట,డిసెంబర్15(సూర్యరేఖ)** మండల కేంద్రంలో ఆదివారం పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికి తిరుగుతూ పశువుల సంబంధించి ఇంటి యజమానుల వద్ద వివరాల నమోదు ప్రక్రియ చేపట్టామన్నారు.ఇట్టి నివేదికనుపై అధికారులకు పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఎనిమిటేటర్ లు సిద్ధ రాములు, రవి,పాల్గొన్నారు.

## చెట్ల మొక్కలు నాటిన అయ్యప్ప స్వాములు...



**నిజాంపేట,డిసెంబర్15(సూర్యరేఖ,)** మండల పరిధిలో గ్రామంలో ఆదివారం ఎల్లమ్మ తల్లి ఆలయ ఆవరణలో శ్రీ అయ్యప్ప సేవా సమితి గురు స్వామి నాతి లక్ష్మగౌడ్ 18వ పడిపూజ మహోత్సవం లో భాగంగా కొబ్బరి చెట్లను నాటడం జరిగింది.ఈ సందర్భంగా గురుస్వామి తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎల్లమ్మ గుడి ఆవరణలో కొబ్బరి చెట్లను నాటడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు చెట్ల మొక్కలు నాటి వాటిని సంరక్షించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు తీగల ఎర్ర గౌడ్,శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్,వంశీ గౌడ్,అరవింద్ గౌడ్,బుర్ర సంతోష్ గౌడ్,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు సత్యం,ధర్మం మంచి అలవాట్లు కలిగి జీవించాలి






**ప్రాశ్చ్యాత్స నాగరికతకు అలవాటు పడవద్దు..**
**మన చరిత్ర,మన భవిష్యత్ పై ఆధారపడి ఉంటుంది..**
**భారత్ ఒక ఆధ్యాత్మిక భావాలు కలిగిన దేశం..**
**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

**రాజేంద్రనగర్,డిసెంబర్15** సత్యం,ధర్మం,మంచి అలవాట్లు కలిగి జీవించడమే సత్సంగ్ అని,ఠాకూర్ అనుకూల్ చంద్ర స్థాపించిన సత్సంగ్ విహార్ లో ఇదే అంశాన్ని బోధిస్తు ఆచరించడం సంతోషకరమైన విషయమని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. యుగ పురుషోత్తమ్ పరమ్ ప్రేమామయ శ్రీ ఠాకూర్ అనుకూల్ చంద్ర 137వ జయం తోత్సవాలు, హైదరబాద్ సత్సంగ్ విహార్ 14వ వార్షిక ఉత్సవాలను పురస్కరించుకుని అదివారం రాజేంద్రనగర్ లోని హైదరాబాద్ సత్సంగ్ విహార్ లో వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై శ్రీ ఠాకూర్ అనుకూల్ చంద్ర మహారాజ్ ను దర్శించుకున్నారు. ఆనంతరం సత్సంగ్ విహార్ అవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.మంచిని ఆచరించాలంటే గురువు సారధ్యంలో నేర్చుకోవాల్సి ఉంటుందని, అది సత్సంగ్ విహార్ లలో సాధ్యమౌతుంద న్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ చెబుతున్న వికసిత్ భారత్ అంటే దేశం ఆర్థికంగా బాగుండటం,ప్రజలు కావాల్సినంత డబ్బు కలిగి ఉండటం కాదని, సంస్కృతి సంప్రదాయాలు,దేశ చరిత్ర,సత్యం,దర్మం తో ప్రతి రాష్ట్రం, దేశం విలసిల్లినప్పుడే వికసిత్ భారత్ సాద్యమని ఆయన ఉద్దేశ్యమన్నారు.స్వామీ వివేకానంద లాంటి యుగపురుషు లు వికసిత్ భారత్ సాధన దిశగా పనిచేశారన్నారు. ప్రజల జీవన విధానం,నాగరికత బాగుండాలని గుర్తు చేశారు. భారత్ లో పుట్టిన గురువులు, మేదావులు ప్రజలందరు కలసి మెలసి జీవించాలని కోరుకున్నారని,అదే నేడు ప్రధాని నరేంద్రమోడీ సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ అని అంటున్నా రని గుర్తు చేశారు.ప్రాశ్చ్యాత్స నాగరికతకు అలవాటు పడవద్దన్నారు. గురువు బోధించిన మార్గంలో సత్యం తో జీవిస్తే గురువు ఆశీర్వాదాలు ఉంటాయన్నారు. మంచి అలవాట్లు మనిషిని ఉన్నతునిగా చేస్తాయన్నారు. మన చరిత్ర,మన భవిష్యత్ పై ఆధారపడి ఉంటుందన్నారు.దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరు కలసి మెలసి జీవించాలన్నారు.ఠాకూర్ అనుకూల చంద్ర మహరాజ్ సేవలు ఎంతో గొప్పవన్నారు.సామాజిక కార్యక్రమాలలో సత్సంగ్ విహార్ చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు.భారత్ ఒక ఆధ్యాత్మిక భావాలు కలిగిన దేశం అని యోగా, ధ్యానం వసుదైక కుటుంబం లాంటి విషయాలను ప్రపంచానికి నేర్పించన ఘనత భారత్ దేనన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న అండమాన్ నికోబార్ దీవుల ఎంపీ బిష్ణు పదరాయ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు ఠాకూర్ అనుకూల్ చంద్ర మహారాజ్ మార్గంలో నడుచుకున్ననాడు దేశం అన్ని రంగాలలో ప్రపంచానికి మార్గదర్శనం చేస్తుందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న డీఆర్ డీఎల్ శాస్త్రవేత్త డాక్టర్ జీఏ శ్రీనివాసమూర్తి మాట్లాడుతూ...దేశ వ్యాప్తంగా 2,500ల సత్సంగ్ విహార్ లు,15 కోట్ల మంది సభ్యులను సత్సంగ్ విహార్ లు మంచి మార్గంలో నడిపిస్తున్నాయన్నారు. కోల్పోయిన భారతదేశ కీర్తి ప్రతిష్టతలను,సకల సంపదలను తిరిగి రాబాట్టుకోవా లంటే ప్రతి ఒక్కరు ఠాకూర్ అనుకూల చంద్ర మహారాజ్ మార్గంలో నడుచుకోవాలన్నారు. ప్రజలు ఏ రంగంలో పనిచేసున్నప్పటికీ నిజాయితీగా ఉండాలన్నారు.ఈ కార్యక్ర మంలో విశ్రాంత అడిషనల్ డీసీపీ సుహాన్ చతుర్వేది, హైదరాబాద్ సత్సంగ్ విహార్ ఇంచార్జి కార్యదర్శి అశోక్ గిద్వానీ,బారీ, అవుల ఉచ్చిరప్ప యాదవ్,చంద్రమౌళిలు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భారీ విరాళం

**బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్**
**విగ్రహానికి రూ.25 వేలు అందజేత..**
**ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి..**

**యాచారం,డిసెంబర్15 (సూర్యరేఖ)** యాచారం మండలం మాల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయబోయే అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి బీజేవైఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి దొంతమోని నరేందర్ గౌడ్ ఆదివారం అంబేద్కర్ కమిటీ సభ్యులకి రూ. 25 వేల విరాళం అందజేశారు.ఈ సందర్భంగా దొంతమోని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.అంబేద్కర్ ఆ స్థాయికి ఎదగడం కోసం ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నారో వాటిని భావితరాలకు తెలియచేసే బాధ్యత తీసుకోని ఆయన బాటలో నడవడానికి కృషి చేయాలన్నారు. విగ్రహ ఏర్పాటులో తనను కూడా భాగస్వామ్యుడిని చేసినందుకు సంతోషం వ్యక్తం చేసారు.అనంతరం విగ్రహం ఏర్పాటు చేయడం కోసం కష్టపడుతున్న కమిటీ సభ్యులను అభినదించారు.విగ్రహ నిర్మాణానికి సహకారం కావాలని కోరగానే వెంటనే స్పందించి ఆర్థిక సహకారాలు అందించిన దొంతమోని నరేందర్ గౌడ్ కి



అంబేద్కర్ నిర్మాణ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నిర్మాణ కమిటీ అధ్యక్షులు మంద లింగం,ఉపాధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య,అంబేద్కర్ కమిటీ సభ్యులు చిన్నోళ్ల యాదయ్య,చిన్నోళ్ల జహంగీర్,గుడుగుంట్ల రమేష్,పోలే జంగయ్య,గడ్డమీద యాదయ్య,నల్లవెల్లి లక్ష్మయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖో-ఖో కోచింగ్ క్యాంపు

**హైదరాబాద్ సర్కిల్ ఖోఖో కెప్టెన్లుగా రతన్ రాథోడ్ (పురుషులు),కే.శైలజ (మహిళలు)**
**ఖోఖో కోచ్‌గా ఎం.ప్రభాకర్**

**రాజేంద్రనగర్,డిసెంబర్15** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చరిత్రలో మొట్టమొదటిసారిగా డిసెంబర్ 17 నుంచి 20 కోల్‌కతాలో ఆల్ ఇండియా ఇంటర్ సర్కిల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్న నేపథ్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పోర్ట్స్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు,సునంద విజయ్ కుమార్ లు తెలిపారు.దీనికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర జట్లు (హైదరాబాద్ సర్కిల్) ఖోఖో ప్లేయర్‌లు (పురుషులు, మహిళలు) కోచింగ్ క్యాంప్ నిర్వహించారు.గత నెల 23 నుంచి ఆదివారం వరకు ఆదర్శ్ విద్యాలయ బుద్వేల్లో ఖోఖో శిక్షణ శిబిరాన్ని నిర్వహించామని వివరించారు. హైదరాబాద్ సర్కిల్ జట్టుకు కోచ్‌గా ఎం.ప్రభాకర్ నియమితులయ్యారు. పురుషుల జట్టు వివరాలు రతన్ రాథోడ్ (కెప్టెన్) సిహెచ్ శ్రావణ్ కుమార్(సిరిసిల్ల),ఎల్.నరేందర్ (మంథని),శ్రీను నాయక్ (వైరా),విక్రమ్ కుమార్ (ఎల్‌హెచ్‌ఓ) అమర్నాథ్ (హెచ్ ఎంబీ),మురుగన్ (సైబరాబాద్,హెచ్ ఎల్‌ఎస్టీ),కిరణ్ కుమార్ (దుబ్బాక),క్రాంతి కుమార్ (కోకాపేట్),శివ ప్రసాద్





(సీపీపీసీ),శ్రీహరి నాయక్ (మిర్యాలగూడ)లు ఉన్నారు. మహిళల జట్టులో శైలజ(కెప్టెన్) (సిటీ సివిల్ కోర్టు),విద్య (నల్లకుంట),సునీత (మీర్పేట్),శ్రీలత (ఏఓ హైదరాబాద్), శివంగీ పాండే(అత్తాపూర్),స్మృతి రావత్ (ద్వారకపురి),ఐలా



సచన్(హిమాయత్ నగర్),దేవ్యని(మసాబ్ ట్యాంక్),యశశ్విని (చికోటి గార్డెన్),సంజన (నారాయణగూడ),దీప్తిపాల్ (బీహెచ్‌ఈఎల్),రమ్య (కొత్తగూడెం),టీం మేనేజర్ అంకిత కుమారి (వనస్థలిపురం) పాల్గొంటున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజలలో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,డిసెంబర్15** రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ ఎస్‌బీఆర్ బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్ఎఫ్‌సీ కాలనీ,మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలో నిర్వహించిన పలు అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ...ప్రజలందరి మీద అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,నాయకులు, సన్నిధానం స్వాములు భక్తులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శంషాబాద్ లో పట్టపగలే రెచ్చిపోయిన భూ మాఫియా..



**శంషాబాద్,డిసెంబర్15** కోర్టులో కేసు నడుస్తున్న పట్టించుకోకుండా దౌర్జన్యంగా జేసీబీ,డోజర్లతో హల్ చల్ 80 మంది రౌడీలతో నిర్మాణాలను భూ మాఫియా కూల్చివేసింది.అడ్డు వచ్చిన వారిపై దాడికి రౌడీలు తెగబడ్డారు.విచక్షణారహితంగా కబ్జాకోరులు కర్రలతో దాడి చేశారు.వివరాల ప్రకారం..జమాలి కుటుంబంతో పాటు సిద్ధులు రెడ్డితో ప్రాణహాని ఉందని పోలీసులను బాధితుడు మిన్ హాజ్ ఉద్దీన్ ఆశ్రయించాడు.కూల్చివేత చేయడానికి వస్తున్నారని, కూల్చివేతను అడ్డుకోవాలంటూ పోలీస్ స్టేషన్ లో మిన్ హజ్ ఉద్దీన్ ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదును శంషాబాద్ ఎయిర్ పోర్ట్ పోలీసులు లైట్ గా తీసుకున్నారని బాధితులు ఆరోపించారు.దీంతో ఆదివారం వారు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు రెండు జేసీబీలతో పాటు 15 మందిని అదుపులో తీసుకొని కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ నేటి యువతకు ఆదర్శనీయుడు..

**స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన పటేల్..**
**నారగూడెం మల్లారెడ్డి**



**రాజేంద్రనగర్,డిసెంబర్15(సూర్యరేఖ)** భారతదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ నేటి యువతకు ఆదర్శనీయుడని చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి అన్నారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ 74వ వర్ధంతి రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చౌరస్తా హైదర్ గూడ పిల్లర్ నెంబర్ 143 అత్తాపూర్ డివిజన్ అధ్యక్షులు సాబాద విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ...ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యా నంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషి చేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారన్నారు.భారత రాజ్యాంగ రచనకై ఏర్పడిన భారత రాజ్యాంగ సభలో సీనియర్ సభ్యుడిగా వల్లబ్ భాయి పటేల్ మంచి సహకారాన్ని అందించాడన్నారు. అంబేద్కర్ ను డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షుడిగా నియమించుటలో ముఖ్య పాత్ర పోషించాడ న్నారు.భారత రాజ్యాంగ సభలో ప్రాథమిక హక్కుల కమిటీకి చైర్మెన్ గా పనిచేశాడని వివరించారు.భారత పార్లమెంటులో రాష్ట్రపతి ఆంగ్లో ఇండియన్ లకు నామినేట్ చేయు అధికారానికి కూడా అతనే ప్రతిపాదించాడని వివరించారు.ఆయన ఆశయ సాధనకు అందరూ పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేట ర్ మోంద్ర సంగీత గౌరీశంకర్,నల్లింగ్ రమేష్,రాచూరి రాజశేఖర్, నల్లుట్ల జగన్,సుధాకర్ రెడ్డి,కీర్తి శ్రీనివాస్,మ్యాడం రాము,విట్టల్ కైలా రవీందర్ రెడ్డి,సుల్గె మల్లేష్,అత్తాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శులు రావుల జగన్,గొరిగె రాజు,పైల్వాన్ వరద రాజు,కృష్ణారెడ్డి, శ్రీకాంత్ చారి,బాలకృష్ణ,బర్ల మల్లారెడ్డి,కడెం నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య విల్లాస్ కాలనీలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రతం ప్రారంభం

**ఈనెల 16వ తేదీ నుంచి పూజలు ప్రారంభం..**



**రాజేంద్రనగర్,డిసెంబర్ 15** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విల్లాస్ కాలనీలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో ధనుర్మాస వ్రతం ఈనెల 16వ తేదీ నుండి ప్రారంభం అవుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.ఈనెల 16 తేదీ నుండి 2025 జనవరి 14వ తేదీ వరకు స్వస్తి శ్రీ క్రోధి నామ సంవత్సర మార్గశిర మాస బహుళ పాడ్యమి పూజలు కొనసాగుతాయని తెలిపారు.16 వ తేదీ సోమవారం ఉదయం 06 గంటల నుండి ప్రారంభం కానున్న ఈ ప్రత్యేక పూజలలో జనవరి 05 తేదీ ఉదయం 9 గంటలకు స్వామికి "పంచామృత అభిషేకం"2025 జనవరి10 తేదీ వైకుంఠ ఏకాదశి" సందర్భంగా ఉదయం 5 గంటలకు నుండి ఉత్తర ద్వార దర్శనం జరుగుతుందన్నారు.11వ తేదీ శనివారం "కూడారై" వ్రత ఫలిత ప్రసాదం (108 గంగాళాలతో పరమాన్నం ఆరగింపు) ఉంటుందన్నారు. 13వ తేదీ బోగి సందర్భంగా ఉ? 9గం?కు "స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం" 14 రోజు అభిరామ్ చే సాయంత్రం 7 గంటల నుండి 8 గంటల వరకు తిరుప్పావై ప్రవచనం తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి)వారి సౌజన్యంతో కొనసాగుతుందన్నారు.ప్రతి రోజు శ్రీ కృష్ణా, గోదా,లక్ష్మి అశోత్తర పూజలు తదనంతరం సేవాకాలం, ఆరగింపు తీర్థ ప్రసాదం అందించడం జరుగుతుంది. యావన్మంది భగవత్ భక్తులు ఈ కార్యక్రమాలలో పాల్గొని తమ శక్తి కొలది ధన వస్తు రూపేణ విరాళం ఇచ్చి స్వామి వారి కైంకర్యములో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని మనవి.శ్రీహనుమత్ సేవిత శ్రీ సీతా రామసేవా సంఘం ఆధ్వర్యంలో కొనసాగనున్న ఈ ప్రత్యేక పూజలకు భక్తులు తమ సహాయ సహకారాలు అందించాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు.మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామి పూజలు మార్గశిర శుద్ధ పౌర్ణమి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ఉప్పరపల్లి చైతన్య విలాస్ లో శ్రీ సీతా రామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఆలయ పూజారి ముడుంబా శ్రీనివాసాచార్యుల నేతృత్వంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వ్రతానికి కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు.భక్తులకు అనంతరం తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# పాదయాత్ర ముగించుకున్న అయ్యప్ప స్వాములను అభినందించిన కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి





**రాజేంద్రనగర్,డిసెంబర్15** అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ నుంచి నవంబర్ 6వ తేదీ డివిజన్ నుంచి పాదయాత్రతో శబరిమలైకు బయలుదేరి 45 రోజులు పాదయాత్రతో చేరుకొని ఇరుముడి సమర్పించి దర్శనం చేసుకుని తిరిగి చేరుకున్న గురుస్వాములను రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి గురుస్వాములందరినీ ఘనంగా సన్మానించారు.పాదయాత్ర ముగించుకుని విచ్చేసిన గురుస్వాములు నర్సిరెడ్డి గురుస్వామి, రమేష్ రెడ్డి గురుస్వామి, కొండలు ముదిరాజ్ గురుస్వామి, సురేందర్ గురుస్వామి,కిషోర్ గురు స్వామి,వేణుగోపాల్ స్వామి, నాగరాజు స్వామిలను తోకల శ్రీనివాస్‌రెడ్డి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని పాదయాత్ర ముగించుకొని రావడం సంతోషంగా ఉందని వివరించారు.ఈ అవకాశం కల్పించిన స్వాములందరికీ పాదాభివందనాలు చేస్తూ అయ్యప్ప ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరారు.

# రోడ్లు బాగాలేక తరచూ ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోని అధికారులు






**ఆందోల్,డిసెంబర్15(సూర్య రేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడు మండలం నల్లంపల్లి గ్రామానికి చెందిన బర్దిపురం మనయ్య అనే వ్యక్తి బైక్‌పై న్యాల్కల్ వెళు ్తుండగా అటుగా వస్తున్నా బోలేరా వాహనం డొకోట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి.వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయగానే పోలీసు సిబ్బంది హుటాహుటిన అంబులెన్స్‌లో జహీరాబాద్ ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.ఇన్ని ప్రమాదాలు అయిన అధికారులు మొద్దు నిద్రలో వున్నారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఒక్కరోడ్డు కూడా రాయికోడ్ మండలంలో సరిగ్గా లేదని,కప్పాడు నుంచి రాయికోడ్ వరకు ఏదైన కారు కానీ,లారీ కానీ వెళ్తే దాని వెంట వెళ్తున్న ద్విచక్ర వాహనదారులు ఆ దుమ్ము ధూళిలో కనిపించకుండా పోవడం,అలాగే మైబత్ పూర్ నుంచి రాయిపల్లి వరకు దుమ్ము దూళి పెద్ద పెద్ద వాహనాలు పోతే దాని టైర్ నుంచి రాళ్లు ఎగిరి ఎంతో మంది హాస్పిటళ్ల పాలవుతున్నారు. కోదూరు నుంచి సింగితం వరకు వున్నా రోడ్డు ఒక్కొక గుంత చూస్తే గుండె జల్లు మనేల సింగితం నుండి హస్నాబాద్ కోదూరు పోవాలంటే అర చేతిలో ప్రాణం పెట్టుకొని పోవాలంటూ తెలుపుతున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో వున్నా మంజూరయిందని గొప్పలు చెప్పుకొని శిలాఫలకాలకే పరిమితమైంది. ఇపుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు సంవత్సరం గడుస్తున్నా రోడ్డు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నా చందంగా తయారైంది.మంత్రి దృష్టికి తీసుకెళ్తే మంజూరు అయిందంటున్నారు.కానీ పని మాత్రం మొదలు కావడం లేదు. దామోదర రాజనర్సింహ్మా దృష్టికి తీసుకెళ్తే సమస్య పరిష్కారం అవుతుందని తెలిసినా ఆయన దృష్టికి తీసుకురావడం లేదని తెలుపుతున్నారు. కనీసం మంత్రి దామోదర రాజనర్సింహ్మా స్పందించి రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ప్రజల సమస్యల ను దృష్టిలో ఉంచుకొని సమస్యనుపరిష్కరించాలని కోరుతున్నారు. వెంటనే రోడ్డు పనులు మొదలు పెట్టేలా చర్యలు తీసుకోవాలని రాయికోడ్ మండలం ప్రజలు వేడుకుంటున్నారు.

## మంచి మాట....?

**కొల్చారం,డిసెంబర్15(సూర్య రేఖ)** పేదలు ఇంకెన్నడు పెద్దోళ్ళు అయ్యేది..బీదరికపు చీకట్లు తొలిగిపోయి పున్నమి వెన్నెల నిండే రోజులు ఇంకెప్పుడు దరిచేరుతాయి..ఇప్పటికి కూటి కోసం,గూడు కోసం, ఉపాధికోసం బతుకుపోరాటం చేస్తున్న మధ్యతరగతి జీవితాలు ఎన్నడు బాగుపడుతాయి..ఏ ప్రభుత్వాలు పేదరికాన్ని నిర్మూలించేది.. రాజకీయాలు పుట్టినప్పటి నుంచి అన్ని పార్టీలు పేదల తలరాతలు మారుస్తామని దేశంలో పేదరికమే లేకుండా చేస్తామని దొంగ వాగ్దానాలు చేసి గద్దెనెక్కుతున్నారు..పేద ప్రజలకు మేలు చేయడం మర్చిపోయి అధికారాన్ని అడ్డం పెట్టుకోని విచ్చలవిడిగా అవినీతి చేసే నాయకులు కొద్దికాలంలోనే కోట్లకు పడగలెత్తుతున్నారు..చెమటచుక్కల్ని రాల్చకుండా ఒళ్లొంచి పనిచేయని లీడర్లు లగ్జరీలైఫ్ ను ఎంజాయ్ చేస్తూ ప్రజలు కట్టిన పన్నులతో లక్షల్లో జీతం తీసుకుంటూ,అన్ని అలవెన్స్ లు పొందుతూ రాచమర్యాదలు అనుభవిస్తున్నారు.మేమింకా ప్రజాసేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చామని పేదరికాన్ని నిర్మూలిస్తామని నీతులు చెబుతున్నారు.

## ఆరెంజ్ అవెన్యూ వెల్ఫేర్ అసోసియేషన్

**కాలనీ అధ్యక్షురాలు అల్లడి నవనీత**



**తుర్కయంజాల్ డిసెంబర్ 15( సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఏవీ నగర్ 12 వ వార్డులో ఆరెంజ్ అవెన్యూ కాలనీలో ఓనర్స్ హెల్ఫర్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం కాలనీవాసులతో అల్లడి నవనీతను అధ్యక్షులుగా ఏకగ్రీవం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షురాలు అల్లడి నవనిత మాట్లాడుతూ..కాలనీవాసులు అధికారులు,ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు యం.వెంకటరెడ్డి,జనరల్ సెక్రెటరీ పి.ప్రణీత్ రెడ్డి,జాయింట్ సెక్రెటరీ డి వెంకటయ్య, కోశాధికారి సి రాము,కార్య నిర్వాహక సభ్యులు టి నరేందర్, టి.మోహన్,పి.సంతోష్ కుమార్,టి ప్రకాష్ రెడ్డి,యస్ వెంకటేశ్వరరావు,జి వెంకటేష్,పి నరేష్,ఆర్ రోహిత్ కుమార్,యం బాల సతీష్,సిహెచ్ సంజయ్,ఎంఆర్ రమేష్,జె వెంకటరెడ్డి,కే బాబురావు, కాలనీ పెద్దలు పుల్లగురం విజయానంద రెడ్డి, కొల్లూరు నిరంజన్ రెడ్డి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మున్సిపాలిటిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**



**తుర్కయంజాల్,డిసెంబర్15(సూర్య రేఖ)** తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని ఇబ్రహీం పట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని ఇంజాపూర్ 14,24 వ వార్డు లలో పర్యటించి రూ.2.91,30,000 నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం,అండర్ డ్రైనేజీ పనులకు తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్మెన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్మెన్ హరిత ధనరాజ్ గౌడ్,స్థానిక కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అండర్ డ్రైనేజీ పనులను సీసీ రోడ్లను శంకుస్థాపనలు చేసి పూర్తయిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వార్డులలోని వివిధ కాలనీ అసోసియేషన్ సభ్యులతో మమేకమై కాలనీలలో సమస్యలు తెలుసుకుని వారి సమస్యలను తక్షణమే పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ అమరేందర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు,కౌన్సిలర్లు,కాలనీల అసోసియేషన్ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సెకండ్ ఇన్నింగ్స్‌కు రెడీ అవుతున్న రోజా

**చెన్నై :** తెలుగు రాజకీయాల్లో నగరి మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ఆర్కే రోజా అంటే ఫైర్.. ఫైర్ అంటే రోజా అన్నట్లు వ్యవహరించారు. ప్రత్యర్థులపై ఆమె చేసే విమర్శలు అంత ఘాటుగా ఉంటాయి. ఏ అంశంలోనైనా ప్రత్యర్థుల్ని ఏకిపారేయడం రోజా స్టైల్. నగరి నుంచి వరుసగా రెండుసార్లు గెలిచిన రోజా ఆ నియోజకవర్గం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా గాలి భాను చేతిలో ఘోర ఓటమిని మూటగట్టుకున్నారు.మంత్రిగా ఉన్న సమయంలో నియోజకవర్గంలో రోజా భర్త, సోదరుల పెత్తనం పెరిగిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తినా ఆమె పట్టించుకోలేదు. చంద్రబాబు, లోకేష్, పవన్ లపై మితిమీరిన విమర్శలు, సొంత పార్టీలో వ్యతిరేక కుంపటి, మంత్రి అయ్యాక హంగు ఆర్భాటం, విలాసవంతమైన జీవితం, విదేశీ ప్రయాణాలు.. ఇవే రోజాకు ప్రస్తుతం శాపాలుగా మారాయి. ఆ ప్రభావంతో గత ఎన్నికలలో సూమారు 45 వేల ఓట్లతో ఓడిపోయారు. ఎన్నికల ఫలితాల తరువాత ఏపీఐసీసీ చైర్మన్ గా, మంత్రిగా రోజాల చేసిన అక్రమాలతో పాటు, నియోజకవర్గం జరిగినా అవినీతిపై విచారణ కోరుతూ పెద్ద ఎత్తున కూటమీ నేతలు సిఐడి కు ఫిర్యాదు చేశారు.ఆ క్రమంలో ఆడుదాం ఆంధ్ర, నగరిలో భూ అక్రమాలు, టీటీడీ ఉద్యోగులకు ఇచ్చిన ఇంటి స్థలాలకు సంబంధించి కోట్ల రూపాయల అవినీతిపై సీఐడీ లోతుగా విచారణ జరుపుతుందట. ఆ ప్రభావంతో ఎన్నికల తరువాత అప్పుడప్పుడు తిరుపతి జిల్లాలో తళుక్కుమన్న రోజా గత కొంత కాలంగా అసలు ఇటు వైపు చూడటమే మానేశారు. ఆమె చెన్నై, హైదరాబాదుల్లోనే ఎక్కువగా ఉంటున్నారు.సీఐడీ విచారణలతో రాజకీయంగా ఇబ్బందులు తప్పదని ఫిక్స్ అయిన అమె ఇప్పుడు రూట్ మార్చినట్లు టాక్ నడిస్తోంది.రోజా ఓడిపోయాక గతంలోలా పెద్దగా వాయిస్ వినిపించడం లేదు. అప్పుడప్పుడు ఏపీ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎక్స్ వేదికగా మాత్రమే పోస్టులు పెడుతూ ఉనికి చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆ క్రమంలో రుషికొండ ప్యాలెస్ నిర్మాణానికి సంబంధించి రోజా పెట్టిన ట్వీట్‌పై నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఘాటుగా స్పందించారు. నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు అన్నట్లుంది మీ యవ్వారం. ముందు ఆ ప్యాలెస్‌కు.. మీ బెంజ్ కారుకు ఉన్న సంబంధం ఏంటో బయట పెట్టండని భాను నిలదీయడం అప్పట్లో హాట్ టాపిక్‌గా మారింది.రోజా బెంజికారు ఎపిసోడ్ వైరల్‌గా మారడంతో .. లేనిపోని తలనొప్పులు ఎందుకని రోజా ట్వీట్ లు పెట్టడం కూడా తగ్గించేశారు. పార్టీ ఆదేశిస్తే తప్ప తనుకు తానుగా బయటకు వచ్చి స్పందించడం మానేశారు. ట్వీట్లు సైతం పార్టీ పంపితే పెడుతూ సైలెంట్ గా ఉంటున్నారంట. ఈమధ్య షర్మిల సైతం రోజా పెడుతున్న పోస్టులు అమెవీ కాదని వైసీసీ సోషల్ మీడియా చేస్తున్న పనే అని ఆరోపించారు.ఏదేమైనా మున్నుందు దూకుడుగా వెళితే ఇబ్బందులు అని తెలిసే రోజా మౌనంగా ఉంటున్నారనే టాక్ వైసీపీలో నడుస్తోంది. అందుకే పొలిటికల్ హీట్ నుండి తప్పించుకోవడానికి సినిమాల వైపు చూస్తున్నారట రోజా..



# గంటల తరబడి మొబైల్‌తో గడిపే వారికి షాకింగ్ న్యూస్

మొబైల్‌ను అతిగా వాడకం చాలా ప్రమాదకరమన్న విషయం అందరికి తెలిసిందే. గంటల తరబడి మొబైల్‌ను వినియోగిస్తే మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నా.. పెద్దగా పట్టించుకోరు. తాజా పరిశోధనలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి.. నేటి యుగం డిజిటల్ యుగం. ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ కాలానికి అవసరంగా మారింది. ఈ ఫోన్ నుండి ఒకేసారి అనేక పనులు సాధ్యమవుతున్నాయి. ఈ రోజుల్లో చాలా మంది ఇంటర్నెట్ చౌకగా అందుబాటులో ఉండటంతో సోషల్ మీడియాలో గంటలు గంటలుగా గడుపుతున్నారు. కానీ ఎక్కువ ఫోన్ చూడటం ఆరోగ్యానికి, మానసిక సమతుల్యతకు హానికరం. ఫోన్ స్క్రీన్‌కి ఎంతసేపు ఎక్స్‌పోజర్ హానికరమో మీకు తెలుసా? ఓ కొత్త పరిశోధన షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఫోన్ స్క్రీన్ నుంచి వెలువడే హానికరమైన కిరణాలు మన మెదడుపై చెడు ప్రభావం చూపుతాయి. ఎక్కువ సేపు రీల్ లేదా వీడియో చూసే అలవాటు వల్ల శారీరకంగా నష్టపోవడమే కాకుండా మానసిక సమతుల్యత దెబ్బతింటుంది. గంటల తరబడి మొబైల్‌లో గడిపే వారిపై పరిశోధన జరిగింది. ఇందులో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయని పరిశోధకులు చెబుతున్నారు. బ్రెయిన్ రాట్ అనే వైద్య పదంపై గత కొద్ది రోజులుగా ఆరోగ్య శాఖలో చర్చ జరుగుతోంది. ఇది మెదడు, ఇంటర్నెట్‌తో పాటు ఫోన్‌తో సంబంధం కలిగి ఉంటుంది. స్క్రీన్‌లను ఎక్కువసేపు ఉపయోగించడం మెదడుపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని దీని అర్థం. బ్రెయిన్ రాట్ అనేది ఒక మానసిక స్థితి. దీనిలో ఎక్కువసేపు స్క్రీన్‌లకు గురికావడం వల్ల మెదడు ప్రతికూలంగా ప్రభావితమవుతుంది. ఇది మానసిక అలసట, శ్రద్ధ లేకపోవడం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలకు దారితీస్తుంది. స్క్రీన్ ముందు ఎక్కువ సమయం గడపడం వల్ల మెదడు పనితీరు మందగిస్తుంది. ఇది మానసిక సామర్థ్యాన్ని తగ్గిస్తుంది.

# చేపలను వేయించడానికి ఏ నూనె మంచిదో తెలుసా?



చేపలను వేయించడానికి వాడే నూనెలో ఎక్కువ స్మోక్ పాయింట్ లేకపోతే, అది చేపలను వేయించేటప్పుడు తడిగా, జిడ్డుగా మారుస్తుంది. చేపలు వేగిన తరువాత కూడా పెద్దగా రుచిగా ఉండవు. కారంగా ఉంటుందని చెబుతున్నారు. అందుకే ఫిష్‌ఫ్రై కోసం ఉపయోగించే నూనె విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. మనలో చాలా మంది చేపల కూర కంటే ఫిష్ ఫ్రైనే ఎక్కువగా ఇష్టపడతారు. అలాంటి చేపల వేయించేటప్పుడు ఇంట్లో వంటకు ఉపయోగించే నూనెను ఉపయోగిస్తాము. అయితే ఫిష్ ఫ్రై కోసం ఉపయోగించే నూనె విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలంటున్నారు పోషకాహార నిపుణులు. చేపలను వేయించడానికి వాడే నూనెలో ఎక్కువ స్మోక్ పాయింట్ లేకపోతే, అది చేపలను వేయించేటప్పుడు తడిగా, జిడ్డుగా మారుస్తుంది. చేపలు వేగిన తరువాత కూడా పెద్దగా రుచిగా ఉండవు. కారంగా ఉంటుందని చెబుతున్నారు. అందుకే ఫిష్‌ఫ్రై కోసం ఉపయోగించే నూనె విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. అన్ని నూనెలకు స్మోక్ పాయింట్ ఉంటుంది. కానీ, ఏదైనా వేయించడానికి మనకు సరైన స్మోక్ పాయింట్ అవసరం. ఎందుకంటే మనం చేపలు వేయించే వరకు నూనె కాగుతూనే ఉంటుంది. దాని స్మోక్ పాయింట్ సరిగ్గా లేకపోతే, నూనె మాడిపోతుంది. అప్పుడు దాని వాసన మారుతుంది. వేరుశెనగ నూనెలో చేపలను వేయించడానికి ఎక్కువ స్మోక్ పాయింట్ ఉంటుంది. కాబట్టి ఇది వేయించడానికి అనుకూలంగా ఉంటుంది. కానీ అది చేపల రుచిని మార్చగలదు, మీరు వేరుశెనగ రుచిని ఇష్టపడకపోతే, దానిని ఉపయోగించవద్దు. ఆలివ్ ఆయిల్.. ఈ నూనె తేలికగా ఉంటుంది. ఇందులో చేపలను వేయించడం ఆరోగ్యానికి కూడా మంచిది. అయితే డీప్ ఫ్రై చేయాలంటే ఆలివ్ ఆయిల్ లేదా నెయ్యి వాడటం మంచిది. ఇది చేపలు మరింత క్రిస్పీగా, మంచి రుచిగా మారుతుంది. డీప్ ఫ్రై చేయడానికి ఇది సరిపోకపోయినా, తవా చేపలను వేయించడానికి అనుకూలంగా ఉంటుంది. ఆలివ్ ఆయిల్ చాలా ఖరీదైనది, కాబట్టి పొదుపుగా ఉపయోగించడం మంచిది.ఆవాల నూనె. ఇది బెంగాల్, ఒడిశా వంటి ప్రాంతాలలో ఎక్కువగా ఉపయోగిస్తారు. అక్కడి ప్రజలు చేపలను వేయించడానికి ఎక్కువగా ఇదే నూనెను ఉపయోగిస్తారు. ఇది వారికి సాంప్రదాయ పద్ధతి.. పైగా ఫిష్‌ఫ్రై కూడా చాలా రుచిగా ఉంటుంది.కేరళ, కర్ణాటక వంటి దక్షిణ భారత వంటకాలకు కొబ్బరి నూనెను ఎక్కువగా ఉపయోగిస్తారు. మీరు కూడా కొత్త రుచిలో చేపల ఫ్రై ట్రై చేయాలనుకుంటే..కొబ్బరి నూనె మంచి ఎంపిక. దీంతో చేస్తే చేపలు చాలా క్రిస్పీగా ఫ్రై అవుతాయి.

# జుట్టు ఒత్తుగా పొడవుగా పెరగాలనుకుంటున్నారా



ప్రస్తుత కాలంలో జుట్టు ఊడిపోవడం అనే సమస్యతో ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారు. దీని కారణం మారిన జీవనశైలి, పెరిగిన ఒత్తిడి, అనారోగ్యకరమైన ఆహారం, రసాయన షాంపూల వాడకం వంటి అనేక సమస్యలు. జుట్టు పెరుగుదల కోసం మంచి నూనె, షాంపూ, కండీషనర్‌తో పాటు మంచి ఆహారం తీసుకోవడం కూడా ముఖ్యం. జుట్టు పెరుగుదల కోసం ఈ ఆహారాలలో కొన్నింటిని తీసుకోవడం చాలా అవసరం. కనుక జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా పెరగడానికి ఎలాంటి ఆహారాలు తీసుకోవాలో తెలుసుకోండి.. ఏం చేసినా జుట్టు రాలడం ఆగడం లేదని చాలా మంది బాధపడుతూ ఉంటారు. అంతేకాదు చాలా మంది తమ జుట్టును కాపాడుకోవడానికి డబ్బు ఖర్చు చేసి ఖరీదైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నారు. ఇది ఆ క్షణానికి మాత్రమే ఉపశమనం కలిగించగలదు. అయితే జుట్టు బాగా పెరగాలంటే తినే ఆహారంపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. జుట్టు పోషణ అందించే పొడవైన జుట్టు కోసం కొన్ని రకాల ఆహారాలను తినాలని నిపుణులు చెబుతున్నారు. పాలకూర: పాలకూరలో ఐరన్, విటమిన్ ఎ, సి, ఫోలేట్ పుష్కలంగా ఉంటాయి. ఐరన్ హెయిర్ ఫోలికల్స్‌కు ఆక్సిజన్‌ను అందించడంలో సహాయపడుతుంది. జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. గుడ్లు: గుడ్లలో ప్రోటీన్, బయోటిన్, ఎసెన్షియల్ అమినో యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులోని ప్రొటీన్ జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు పొడవుగా, ఒత్తుగా పెరగడానికి సహాయపడుతుంది. చేపలు: సాల్మన్ చేపలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు, విటమిన్ డి , యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇందులో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు వెంట్రుకల కుదుళ్లకు పోషణను అందించి, శిరోజాల ఆరోగ్యాన్ని కాపాడతాయి. దీంతో జుట్టు ఒత్తుగా, ఒత్తుగా పెరుగుతుంది. శనగలు: శనగలు, బఠానీలు, బీన్స్‌తో సహా ఇతర గింజలు జింక్, ప్రొటీన్, ఫైబర్‌లో పుష్కలంగా ఉన్నాయి. వీటిని తినడం వలన జుట్టు ఒత్తుగా పెరగడమే కాదు ఆరోగ్యవంతమైన జుట్టును కూడా అందిస్తుంది. వీటిని సూప్‌లు, సలాడ్‌లు, సైడ్ డిష్‌గా తీసుకోవచ్చు.

# వాడిపోయిన పూలను పారేసే బదులు ఇలా ఫేస్ మాస్క్ తయారు చేసుకోండి



భగవంతుడిని పూజించిన పూలను పారేసే బదులు ముఖానికి మాస్క్ తయారు చేసుకోవచ్చు. ఇవి సహజమైనవి కాబట్టి, ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ కూడా కలిగించవు. మీ చర్మ రకానికి సరిపోయే పూలను ఎంచుకుని ఫేస్ ప్యాక్ తయారు చేసుకోండి. పూలు చర్మ సంరక్షణ లక్షణాలను కలిగి ఉంటాయని ఆయుర్వేదం కూడా చెబుతోంది. పువ్వులు ప్రకృతి ప్రసాదించిన వరం. ఇవి వాటి గొప్ప సువాసనతో ఇంద్రియాలను రిఫ్రెష్ చేయడమే కాకుండా చర్మాన్ని మెరిసేలా చేస్తాయి. అవును, పూలతో తయారు చేసిన ఫేస్ మాస్క్‌లు సూపర్ హైడ్రేటింగ్‌గా పనిచేస్తాయి. మీకు మెరుస్తున్న, మచ్చలు లేని చర్మాన్ని అందిస్తాయి. మీ చర్మాన్ని సంరక్షించుకోవడానికి ఇంట్లో లభించే పూలతో ఫేస్ మాస్క్ తయారు చేసుకోవచ్చు. భగవంతుడిని పూజించిన పూలను పారేసే బదులు ముఖానికి మాస్క్ తయారు చేసుకోవచ్చు. ఇవి సహజమైనవి కాబట్టి, ఎలాంటి సైడ్‌ఎఫెక్ట్స్ కూడా కలిగించవు. మీ చర్మ రకానికి సరిపోయే పూలను ఎంచుకుని ఫేస్ ప్యాక్ తయారు చేసుకోండి. పూలు చర్మ సంరక్షణ లక్షణాలను కలిగి ఉంటాయని ఆయుర్వేదం కూడా చెబుతోంది. గులాబీ పూలతో ఫేస్ మాస్క్: గులాబీ రేకుల్లో సహజ నూనెలు ఉంటాయి. ఇవి చర్మాన్ని తేమగా, మృదువుగా చేస్తాయి. అలాగే రక్త ప్రసరణను ప్రేరేపిస్తుంది. కొన్ని గులాబీ పువ్వులు తీసుకుని రేకులను తెంపుకుని ఎండలో ఆరబెట్టి పొడి చేసి పెట్టుకోవాలి. తయారీ విధానం: మీకు కావాల్సినప్పుడు రెండు స్పూన్ల పాలు, 1 స్పూన్ గోధుమ పిండి, అర చెంచా గులాబీ రేకుల పొడి వేసి బాగా కలపాలి. తయారుచేసిన పేస్ట్‌ని ముఖం, మెడపై అప్లై చేయండి. 20 నిమిషాల పాటు అలాగే ఉంచి తర్వాత సాధారణ నీటితో కడిగేయండి. ముఖంలో కొత్త మెరుపును గమనిస్తారు. బంతి పువ్వు : విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉన్న పువ్వు బంతిపువ్వు. ఇది మెరిసే, ప్రకాశవంతమైన చర్మాన్ని అందించడంలో సహాయపడుతుంది . విటమిన్ సి ఒక ముఖ్యమైన యాంటీఆక్సిడెంట్, ఇది వృద్ధాప్య సంకేతాల నుండి, సూర్యరశ్మితో సహా ఇతర సమస్యల నుండి చర్మాన్ని రక్షిస్తుంది. తయారీ విధానం: రెండు బంతి పూల రేకులను తీసుకుని మెత్తగా రుబ్బుకోవాలి. ఇప్పుడు, మిశ్రమానికి ఒక టీస్పూన్ తేనె, అర టీస్పూన్ నీరు కలపండి. ఈ పేస్ట్‌ను చర్మంపై సమానంగా అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తర్వాత గోరువెచ్చని నీటితో కడగాలి. మందార పూలతో ఫేస్‌ప్యాక్: మందార పూ ఫేస్ ప్యాక్ మీ చర్మంలోని మలినాలను తొలగించి, మెరిసేలా చేయడానికి ఉత్తమమైనది. ఈ ఫ్లవర్ ఫేస్ ప్యాక్ మలినాలను తొలగించి చర్మాన్ని శుభ్రపరుస్తుంది. ముఖంపై జిడ్డును తగ్గించి, మొటిమలను అదుపులో ఉంచుతుంది.

## బిజినెస్

### స్కోడా కార్ల యజమానులకు షాక్..
### కంగారు పెట్టిస్తున్న సెక్యూరిటీ సంస్థ నివేదిక



స్కోడా కార్లంటే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో డిమాండ్ ఉంది. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా వీటిలో అనేక అప్ డేట్లు చేస్తూ, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు. స్కోడా సూపర్బ్ త్రీ సెడాన్ లోని ఇన్ఫో టైన్ మెంట్ సిస్టమ్ లోని 12 భద్రతా లోపాలను పీసీ ఆటోమోటివ్ అనే సైబర్ సెక్యూరిటీ సంస్థ వెలుగులోకి తీసుకువచ్చింది. వీటివల్ల కార్ల యజమానులకు కలిగే ప్రమాదాలను తెలిపింది. స్కోడా కారులోని భద్రతా లోపాల కారణంగా వాహనాన్ని హ్యాకర్లు నియంత్రించే ప్రమాదం ఉంది. కారును సైబర్ నేరగాళ్లు చాలా సులభంగా ట్రాక్ చేయగలుగుతారు. కారు వెళ్లే లోకేషన్ తెలిసి పోవడం వల్ల అపాయం పొంచి ఉంది. అలాగే కారు యజమాని వ్యక్తిగత డేటాను తస్కరించే అవకాశం ఉంది. అలాగే కారు ఫంక్షన్లలను సైతం నియంత్రించే వీలు కలుగుతుంది. పీసీ ఆటోమోటివ్ సంస్థకు యూరప్ లోని ఆటో మార్కెట్ లో ఎంతో మంచి గుర్తింపు ఉంది. స్కోడా కారులోని భద్రతా లోపాలను దీని పరిశోధకులు గుర్తించారు. స్కోడా సూపర్బ్ త్రీ సెడాన్ లోని ఇన్ఫోటైన్మెంట్ లోని 12 రకాల లోపాలను వెల్లడించారు. వోక్స్ వాగన్ యాజమాన్యంలోని స్కోడా ఎంఐబీ త్రీ అనే ఇన్ఫోటైన్మెంట్ యూనిట్లను తన కార్లలో వినియోగిస్తుంది. వీటి లోని లోపాల కారణంగా హాకర్లు మీడియా యూనిట్ కు కనెక్ట్ అనే అవకాశం ఉంది. జీపీఎస్, స్పీడ్ డేటా ను తెలుసుకోవడానికి, కారు మైక్రోఫోన్ ను ఉపయోగించి సంభాషణలను రికార్డు చేయడానికి, డిస్ ప్లే స్క్రీన్ షాట్ లు తీయడానికి, కారులో శబ్దాలను ప్లే చేయడానికి హాకర్లను అవకాశం కలుగుతుంది. వోక్స్ వ్యాగన్, స్కోడా మోడళ్లలో ఎంఐబీ 3 యూనిట్లను వినియోగిస్తున్నారు. దాదాపు 1.4 మిలియన్లకు పైగా వాహనాలకు ఈ ప్రమాదం పొంచి ఉంది. కార్లలోని ఆపరేటింగ్ సిస్టమ్ తో పాటు బ్లూటూత్ కనెక్టివిటీ సిస్టమ్ లో సైతం లోపాలు ఉండే అవకాశం ఉన్నట్టు నివేదికలో వెల్లడైంది. కారు యజమాని తన ఫోన్ కాంటాక్ట్ లిస్టును వాహనానికి కనెక్ట్ చేస్తే హ్యాకర్లు.. దానిలోని డేటాను దొంగిలించే అవకాశం ఉంది. కాబట్టి ఈ కార్లను వాడుతున్న వారు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. సంచలనం రేపిన ఈ నివేదకపై స్కోడా కంపెనీ ప్రతినిధి టామ్ డ్రెచ్లర్ స్పందించారు. తమ కార్లలోని ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ లో లోపాలు ఉన్నట్టు నివేదిక వచ్చిన నేపథ్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. తమ కస్టమర్లకు, వారి వాహనాలకు భద్రతకు ఎప్పుడు ముప్పు ఏర్పడలేదన్నారు.

# గోల్డ్ ర్యాలీకి బ్రేక్?

**వచ్చే ఏడాది ధరల పెరుగుదల అంతంతే**
**ట్రంప్ రాకతో వాణిజ్య యుద్ధాలు..**
**వృద్ధిరేటు, డిమాండ్ పతనం: డబ్ల్యూజీసీ**



**న్యూఢిల్లీ :** ఈ ఏడాది జోరుగా పెరిగిన బంగారం ధరలు.. వచ్చే ఏడాదిలో మాత్రం నెమ్మదించవచ్చని చెప్తున్నది ప్రపంచ స్వర్ణ మండలి (డబ్ల్యూజీసీ). మునుపెన్నడూ లేనివిధంగా దేశంలో పసిడి ధర ఈ సంవత్సరం అక్టోబర్‌లో ఆల్‌టైమ్ హైకి చేరిన విషయం తెలిసిందే. తులం 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) పుత్తడి రేటు గరిష్ఠంగా రూ.82,400 పలికింది. అయితే అక్టోబర్ ఆఖరుదాకా పరుగులు పెట్టిన గోల్డ్ రేట్లు.. గత నెలన్నర (45 రోజులు)గా పడుతూ.. లేస్తూ.. సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో డబ్ల్యూజీసీ తాజా అంచనాలు సైతం ప్రస్తుత మార్కెట్ తీరుకు అనుగుణంగానే ఉన్నాయి. కొత్త ఏడాదిలోనూ మార్కెట్ ట్రెండ్ ఇదే రీతిలో ఉండవచ్చన్న అభిప్రాయాన్ని 2025 ఔట్‌లుక్‌లో వ్యక్తం చేసింది.

**30 శాతానికిపైగానే..**

ఈ ఏడాది మొదలు ఇప్పటిదాకా దేశీయ మార్కెట్‌లో బంగారం ధరలు 30 శాతానికిపైగా పుంజుకున్నాయి. సెంట్రల్ బ్యాంకులు, ముఖ్యంగా పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా బంగారం కొనుగోళ్లకు పెద్దపీట వేసింది. ఆర్బీఐ సైతం గోల్డ్ రిజర్వులకు అత్యంత ప్రాధాన్యాన్నిస్తున్న సంగతి విదితమే. అలాగే రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయెల్-హమాస్ పోరు, ఫెడ్ రిజర్వ్ ద్రవ్య విధానం వంటివి స్టాక్ మార్కెట్లను కుంగదీశాయి. ఫలితంగా మదుపరులు తమ పెట్టుబడుల రక్షణార్థం ప్రత్యామ్నాయ మార్గమైన పసిడి వైపు చూశారు. దీంతో ఈ ఏడాది గోల్డ్ మార్కెట్‌లో డిమాండ్ ఊహించనివిధంగా పెరిగిపోయింది. ఇది ధరలను పరుగులు పెట్టించింది. మరోవైపు పండుగ సీజన్లు, పెండ్లిళ్ల సీజన్ కొనుగోళ్లు కూడా కలిసొచ్చాయి.

**ఇదీ సంగతి..**


బంగారం ధరలు వచ్చే ఏడాది ఈ స్థాయిలో పెరగకపోవచ్చని డబ్ల్యూజీసీ తాజాగా పేర్కొన్నది. జీడీపీ వృద్ధిరేటు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు గోల్డ్ మార్కెట్ క్రయవిక్రయాలను ప్రభావితం చేయవచ్చని అంటున్నది. జనవరిలో అమెరికాకు రాబోయే నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు వాణిజ్య యుద్ధాలకు తెర లేపవచ్చన్న ఆందోళనల్ని కనబర్చింది మరి. పరస్పర సుంకాలతో మదుపరులు, కొనుగోలుదారులు మార్కెట్‌కు దూరం కావచ్చని, దీంతో ఆయా దేశాల జీడీపీ, విపణిలో డిమాండ్ పడిపోవచ్చని హెచ్చరించడం గమనార్హం. కానీ ఇప్పటికైతే బంగారం ధరలు అంతర్జాతీయంగా గరిష్ఠ స్థాయిల్లోనే కదలాడుతున్నాయి. ఔన్స్ 2,700 డాలర్ల సమీపంలో ఉన్నది. ఇక గోల్డ్‌మన్ సాచ్స్ గ్రూప్ వచ్చే ఏడాది ఆఖర్లో 3,000 డాలర్లకు పోవచ్చంటున్నది. యూబీఎస్ ఏజీ అంచనా 2,900 డాలర్లుగా ఉన్నది.

**మరో రూ.1,000 డౌన్**

బంగారం ధరలు శనివారం మరింత తగ్గుముఖం పట్టాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ 10 గ్రాములు రూ.980 దిగి రూ.77,890గా నమోదైంది. 22 క్యారెట్ రూ.900 పడిపోయి రూ.71,400 పలికింది. మార్కెట్‌లో డిమాండ్ పడిపోవడమే కారణమని వ్యాపారులు చెప్తున్నారు. కాగా, శుక్రవారం కూడా ధరలు బాగా తగ్గిన విషయం తెలిసిందే. ఢిల్లీలో ఒక్కరోజే 24 క్యారెట్ తులం రూ.1,400 క్షీణించింది. ఇక వెండి కిలో ధర ఏకంగా రూ.4,200 పతనమై రూ.92,800 వద్దకు పరిమితమైంది. ఈ ఏడాది కిలో ధర లక్షా 2 వేల రూపాయల ఆల్‌టైమ్ హైని తాకినది తెలిసిందే.

## మీరు ఆర్డర్‌ను రద్దు చేస్తే ఫ్లిప్‌కార్ట్‌కు జరిమానా చెల్లించాలి!

ఆన్‌లైన్ షాపింగ్ విషయంలో మీరు ఆర్డర్‌ను రద్దు చేస్తే మీరు జరిమానా చెల్లించాలా? ఈ విషయం సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు చాలా మంది ఆన్‌లైన్‌లో షాపింగ్ చేస్తారు. కొన్ని సందర్భాల్లో తమకు నచ్చకపోతే వస్తువును తిరిగి ఇచ్చే అవకాశం ఉంది. అయితే, ఇక నుంచి ఆన్‌లైన్ షాపింగ్‌కు క్యాన్సిలేషన్ ఫీజు (ఫ్లిప్‌కార్ట్) ప్రవేశపెట్టనుంది. అంటే, నిర్దిష్ట వ్యవధి తర్వాత ఆర్డర్ రద్దు చేసినట్లయితే దానికి ఛార్జీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఇక నుంచి రూ.20 వసూలు చేస్తుందని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే అసలు నిజాన్ని ఫ్లిప్‌కార్ట్ సంస్థ అందరికీ తెలియ జేసింది. ఇటీవల, ఎక్స్ హ్యాండిల్‌లో ఒక పోస్ట్ సంచలనం సృష్టించింది. ఇక్కడ ఇ-కామర్స్ కంపెనీ ఫ్లిప్‌కార్ట్ ఇప్పటి నుండి రూ. 20 రద్దు రుసుమును వసూలు చేసిందని పేర్కొంది. అయితే ఈ క్యాన్సిలేషన్ ఛార్జీ కొత్తదేమీ కాదని ఫ్లిప్‌కార్ట్ ఓ మీడియాకు స్పష్టం చేసింది. ఇది 2 సంవత్సరాల క్రితం నుండి అమలులో ఉంది. ఆర్డర్ చేసిన 24 గంటల తర్వాత ఆర్డర్‌ను రద్దు చేస్తే కస్టమర్‌కు రద్దు ఛార్జీ విధించబడుతుంది. మొదటి 24 గంటల్లో ఆర్డర్‌ను రద్దు చేసినందుకు ఎటువంటి ఛార్జీ ఉండదు. కస్టమర్ ఆర్డర్ చేసిన 24 గంటల తర్వాత ఆర్డర్‌ను రద్దు చేస్తే, అతని నుండి రూ. 20 రద్దు రుసుము వసూలు చేస్తారు. ఎందుకంటే అమ్మకందారులు చాలా నష్టాలను చవిచూడాల్సి వస్తుంది. అందుకే విక్రేత, కస్టమర్ మధ్య మంచి సంబంధాన్ని కొనసాగించడానికి %ఖీశ్రీఱజూఖితీ% ఇలా చేస్తుంది. ఏదైనా అనవసరమైన ఛార్జీలు లేదా రుసుములను నివారించడానికి ఆర్డర్‌ను రద్దు చేసే ముందు అన్ని నిబంధనలు, షరతులను చదవాలి.



## స్పోర్ట్స్

# బ్రిస్బేన్ టెస్ట్‌లో భారీ స్కోర్ దిశగా ఆస్ట్రేలియా..

## రెండురోజు ఆటముగిసే సరికి స్కోర్ 405/7



బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భాగంగా ఆస్ట్రేలియా-టీమిండియా మధ్య బ్రిస్బేన్ వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్‌లో ఆస్ట్రేలియా భారీ స్కోర్ దిశగా దూసుకువెళ్తున్నది. తొలిరోజు వర్షం కారణంగా కేవలం 13.2 ఓవర్లు మాత్రమే ఆట సాధ్యమైన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 405 పరుగులు చేసింది. మిచెల్ స్టార్క్ ఏడు పరుగులతో, అలెక్స్ కారీ 45 పరుగులతో నాటౌట్‌గా ఉన్నారు. ట్రావిస్ హెడ్ 152 పరుగులు, స్టీవ్ స్మిత్ 101 పరుగులు చేశారు. మరోవైపు, భారత్ తరఫున జస్ప్రీత్ బుమ్రా ఐదు వికెట్లు పడగొట్టాడు. ఉదయం 28 పరుగుల వద్ద ఆస్ట్రేలియా రెండోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టింది. ఆదివారం 377 పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది. తొలి సెషన్‌లో ఉస్మాన్ ఖవాజా (21), నాథన్ మెక్‌స్వీనీ (9)లను బుమ్రా పెవిలియన్‌కు పంపి ఆసీస్‌కు షాక్ ఇచ్చారు. ఆ తర్వాత మార్నస్ లాబుస్‌చగ్నే (12)ను నితీశ్‌రెడ్డి అవుట్ చేశాడు. ఆ తర్వాత, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్ జోడీ రెండో సెషన్‌లో టీమిండియాకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తపడుతూ వీలు చిక్కినప్పుడల్లా పరుగులు తీశారు. వీరిద్దరూ నాలుగో వికెట్‌కు 242 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. హెడ్ టెస్ట్ కెరీర్‌లో తొమ్మిదో సెంచరీని సాధించాడు. స్టీవ్ స్మిత్ 33వ సెంచరీని నమోదు చేశాడు. 190 బంతుల్లో 12 ఫోర్ల సాయంతో 101 పరుగులు చేసిన స్మిత్ అవుట్ అయ్యాడు. ఆ తర్వాత 160 బంతుల్లో 18 ఫోర్ల సాయంతో 152 పరుగులు చేసి ట్రావిస్ హెడ్ పెవిలియన్ బాటపట్టాడు. ఐదు పరుగుల వద్ద మిచెల్ మార్ష్, 20 పరుగుల వద్ద కెప్టెన్ పాట్ కమిన్స్ అవుట్ అయ్యారు. ఏడో వికెట్‌కు కారీతో కలిసి కమిన్స్ 58 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. టీమిండియా మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా మరోసారి ఐదు వికెట్లు పడగొట్టగా.. సిరాజ్, నితీశ్‌రెడ్డిలకు చెరో వికెట్ దక్కింది.

## 535 రోజుల తర్వాత సెంచరీ.. గబ్బాలో గర్జించిన స్టీవ్ స్మిత్



పేలవ ఫామ్, విమర్శలతో సతమతమవుతున్న ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ స్టీవ్ స్మిత్ ఎట్టకేలకు సెంచరీతో చెలరేగాడు. పెర్త్, అడిలైడ్ టెస్టుల వైఫల్యం కారణంగా, స్మిత్ కెరీర్‌పై తలెత్తిన ప్రశ్నలకు బ్రిస్బేన్ టెస్టులో సమాధానమిచ్చాడు. ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాట్స్‌మెన్ గబ్బాలో క్లిష్ట పరిస్థితుల్లో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి చివరకు సెంచరీ కోసం నిరీక్షణను ముగించాడు. స్మిత్ టెస్టు కెరీర్‌లో ఇది 33వ సెంచరీ కాగా, భారత్‌పై ఓవరాల్‌గా 10వ సెంచరీ కావడం గమనార్హం. గబ్బా వేదికగా జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో తొలి రోజు వర్షం కారణంగా 13 ఓవర్లు మాత్రమే ఆడింది. మ్యాచ్ రెండో రోజు, డిసెంబర్ 15 ఆదివారం, జస్ప్రీత్ బుమ్రా ఓపెనర్లిద్దరినీ అవుట్ చేయడం ద్వారా ఆస్ట్రేలియాను ఇబ్బందుల్లోకి నెట్టాడు. 38 పరుగులకే రెండు వికెట్లు పడగొట్టిన తర్వాత స్టీవ్ స్మిత్ క్రీజులోకి వచ్చాడు. అతను మార్నస్ లాబుస్‌చాగ్నేతో కలిసి కొంత సమయం పాటు ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. అయితే లాబుస్‌చాగ్నే కూడా ఎక్కువసేపు నిలువలేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ బాధ్యత స్మిత్‌పైనే పడింది.

**ఇన్నింగ్స్‌ను చేజిక్కించుకుని,**
**ఆపై దాడి చేసి సెంచరీ..**

ఈ బాధ్యతను స్మిత్ చక్కగా నిర్వర్తించాడు. ట్రావిస్ హెడ్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. హెడ్ ??తనదైన శైలిలో అటాక్ చేసినా స్మిత్ జాగ్రత్తగా ఆడుతూ ఇన్నింగ్స్‌ను పొడిగించాడు. 128 బంతుల్లోనే అతని అర్ధ సెంచరీ పూర్తయింది. ఆ తర్వాత స్మిత్ భారత బౌలర్లపై పూర్తి ఆధిపత్యం చూపించాడు. ఇది అతని సెంచరీని బట్టి అంచనా వేయవచ్చు. అర్ధ సెంచరీ తర్వాత, అతను కేవలం 57 బంతుల్లోనే తదుపరి 50 పరుగులు చేశాడు. ఈ విధంగా 185 బంతుల్లో స్మిత్ తన కెరీర్‌లో 33వ సెంచరీని నమోదు చేశాడు. ఈ విధంగా జూన్ 29, 2023 తర్వాత తొలిసారి టెస్టులో వంద మార్కును దాటాడు.

### రోహిత్ శర్మ కెప్టెన్సీపై అభిమానుల గుస్సా..!
### సోషల్ మీడియాలో దారుణంగా ట్రోలింగ్..!



భారత కెప్టెన్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై మరోసారి చర్చ సాగుతున్నది. పేలవమైన కెప్టెన్సీపై సోషల్ మీడియా వేదికగా మరోసారి అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బ్రిస్బేన్‌లోని గబ్బా వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న మూడో టెస్టులో రోహిత్ కెప్టెన్సీపై విమర్శలు గుప్పిస్తున్నారు. మూడో టెస్ట్ రెండురోజు తొలి సెషన్‌లోనే టీమిండియా శుభారంభం చేసింది. తొలి సెషన్‌లోనే మూడు వికెట్లు కోల్పోయింది ఆస్ట్రేలియా. అయితే, ఆ తర్వాత ట్రావిస్ హెడ్, స్టీవ్ స్మిత్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దారు. ఈ క్రమంలోనే ఇద్దరు సెంచరీలు సాధించారు. ఆస్ట్రేలియా స్కోరు 317 వద్ద నాలుగో దెబ్బకు తగిలింది. స్టీవ్ స్మిత్ పెవిలియన్‌కు చేరాడు. 75 పరుగులకు మూడు వికెట్లు కోల్పోయిన ఆస్ట్రేలియాను స్మిత్-హెడ్ జోడీ 317 పరుగుల వరకు తీసుకెళ్లారు. నాలుగో వికెట్‌కు 242 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. భారత్‌తో టెస్టులో ఆస్ట్రేలియాకు ఇది నాలుగో అత్యుత్తమ భాగస్వామ్యం కావడం విశేషం. స్మిత్, హెడ్ ఇద్దరూ కలిసి టీమిండియా బౌలర్ల సహనానికి పరీక్ష పెట్టారు. ఈ క్రమంలో రోహిత్ శర్మ స్మిత్ ఇచ్చిన ఓ క్యాచ్‌ను సైతం మిస్ చేశాడు. నాలుగో వికెట్‌కు ఈ జోడీ భాగస్వామ్యం నెలకొల్పిన నేపథ్యంలో టీమిండియా అభిమానులు హిట్ మ్యాన్ కెప్టెన్సీపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న రోహిత్ నిర్ణయాన్ని సైతం అభిమానులు విమర్శించారు. అదే సమయంలో మ్యాచ్‌లో రోహిత్ అనుసరించిన వ్యూహాలపై సైతం విమర్శలు గుర్పించారు. స్మిత్, ట్రావిస్ హెడ్ బ్యాటింగ్ సమయంలోనూ సరిగ్గా ఫీల్డింగ్ సెట్ చేకపోవడంతో పరిస్థితిని ఇద్దరూ బ్యాటర్లు తమకు అనుకూలంగా మార్చుకున్నారని విమర్శించారు. అభిమానులతో పాటు మాజీ హెడ్ కోచ్ రవిశాస్త్రి సైతం రోహిత్ కెప్టెన్సీపై అసంతృప్తి వ్యక్తం చేశారు. హెడ్ బ్యాటింగ్ సమయంలో అల్ట్రా డిఫెన్సివ్ ఫీల్డ్‌ని సెట్ చేశాడని.. అది పేలవంగా ఉందంటూ విమర్శించారు. ఆస్ట్రేలియా మాజీ ఓపెనర్ డేవిడ్ వార్నర్ సైతం రవిశాస్త్రితో ఏకీభవించాడు. ట్రావిస్ హెడ్‌పై దూకుడుగా వైఖరిని అవలంభించాల్సి ఉందని చెప్పాడు. మరో వైపు మాజీ ఆటగాళ్లు సునీల్ గవాస్కర్, సంజయ్ బంగార్ సైతం రోహిత్ వ్యూహాలపై విమర్శలు గుప్పించారు. ఆస్ట్రేలియా బ్యాట్స్‌మెన్ భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతూ జట్టును భారీ స్కోరు దిశగా నడిపించిన ఈ మ్యాచ్‌లో రోహిత్ ప్లాన్ ఇప్పటి వరకు ఫలించలేదన్నారు. ట్రావిస్ హెడ్ వరుసగా టీమిండియాపై రెండో సెంచరీ సాధించగా.. స్మిత్ సైతం 17 నెలల తర్వాత టెస్టుల్లో తొలి సెంచరీను నమోదు చేశాడు. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 405 పరుగులు చేసింది. టీమిండియా తరఫున టీమిండియా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా 5 వికెట్లు పడగొట్టగా.. నితీశ్‌రెడ్డి, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీశారు.



# మెగాస్టార్ చిరంజీవి ఇంట్లో అల్లు అర్జున్

## ఇక ఫుల్‌స్టాప్ పెట్టినట్టేనా!

మెగా ఫ్యామిలీ, అల్లు ఫ్యామిలీ వేరు వేరు. అల్లు అర్జున్ మెగా హీరో కాదు.. ఆయన అల్లు హీరో. ఆయనకు మెగాభిమానులు కాదు.. అల్లు ఆర్మీ ఉంది.. ఇది గత కొన్ని రోజులుగా వినిపిస్తూ వస్తున్న మాట. ఏపీలో జరిగిన ఎన్నికల సమయంలో అల్లు అర్జున్ చేసిన ఓ పని.. ఈ మాటని మరింత పటిష్టం చేసింది. అప్పటి వరకు అల్లు అర్జున్ అంటే ఇష్టపడే కొందరు మెగాభిమానులు కూడా ఆయన చేసిన పనితో ఆయనకు దూరం అయ్యారు. ఆయన ఏం చేశాడనేది పక్కన పెడితే.. చేసిన పని మాత్రం.. అల్లు అర్జున్‌పై నెగిటివ్‌కి కారణమైంది. ఇక అప్పటి నుండి మెగా ఫ్యామిలీ వర్సెస్ అల్లు ఫ్యామిలీ అనేలా ఆ ఫ్యామిలీల వ్యక్తులు, అభిమానులు మారిపోయారు. ఆ ప్రభావం 'పుష్ప 2' సినిమాపై కూడా పడింది. అయితే ఎప్పుడూ ఒకేలా ఉండదు కదా. ముఖ్యంగా రాజకీయాలలో చెప్పినట్లుగా శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనేలా.. మెగా, అల్లు ఫ్యామిలీలలో కూడా ఇప్పుడు మార్పు వచ్చింది. మరీ ముఖ్యంగా సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత మెగా, అల్లు ఫ్యామిలీలలో అప్పటి వరకు ఉన్న కోపాలు మొత్తం దూరమయ్యాయి. ఎంత కాదన్నా.. అల్లు అర్జున్‌కి మెగాస్టార్ చిరంజీవి కూడా తండ్రిలాంటి వారే. తన చిన్నప్పటి నుండి చిరు ఎంత కేర్ తీసుకున్నారో.. వాళ్ల ఫ్యామిలీలకు తెలుసు. మరీ ముఖ్యంగా రామ్ చరణ్‌ని, అల్లు అర్జున్‌ని ఆయన ఎప్పుడూ వేరు చేసి చూడలేదు. అల్లు అర్జున్ ఎదుగుదలను చిరంజీవి తన బిడ్డ ఎదుగుదలగానే చూశారు. ఆ విషయం ఎన్నో స్టేజ్‌ల మీద స్పష్టంగా కనిపించింది కూడా. అందుకే అల్లు అర్జున్.. చిరుని బాబా అని పిలుస్తారు. పవన్ కళ్యాణ్‌ని బాబాయ్ అని పిలుస్తుంటారు. కొన్నిసార్లు.. సక్సెస్ తాలుకూ ప్రభావం అన్ని మరిచిపోయేలా చేసినా.. మళ్లీ గుర్తుకు రావడానికి చిన్న ఝలక్ చాలు. అల్లు అర్జున్ లైఫ్‌లో ఇప్పుడదే జరిగింది.

ఇక విషయంలోకి వస్తే.. మధ్యంతర బెయిల్‌తో జైలు నుండి విడుదలైన అల్లు అర్జున్‌ని చూసి, పరామర్శించేందుకు శనివారం టాలీవుడ్ ఇండస్ట్రీ మొత్తం ఆయన ఇంట్లోనే ఉంది. అయితే బన్నీ అరెస్ట్ అని తెలిసినప్పుడు వెంటనే షూటింగ్ ఆపేసుకుని వచ్చిన మెగాస్టార్, శనివారం మాత్రం ఎక్కడా కనిపించలేదు. కట్ చేస్తే.. ఆదివారం చిరంజీవి ఇంట్లోనే అల్లు అర్జున్ ప్రత్యక్షమయ్యారు. చిరంజీవి ఇంట్లో అల్లు అర్జున్ దంపతులు ఉన్న పిక్ ఒకటి ప్రస్తుతం వైరల్ అవుతోంది. ఈ పిక్ చూసిన వారంతా.. ఇది కదా.. మెగాస్టార్ అంటే. గత కొన్ని సంవత్సరాలుగా అల్లు అర్జున్ ఏం కోల్పోయారో.. ఇప్పటికైనా తెలుసుకుంటే బాగుంటుంది. ఈ పిక్ చాలు.. ఇప్పటి వరకు వారి ఫ్యామిలీలో జరుగుతున్న అంతర్యుద్ధాలకు ఫుల్ స్టాప్ పడిందని చెప్పడానికి అంటూ ఇటు మెగా, అటు అల్లు అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఈ పిక్‌కు కామెంట్స్ చేస్తున్నారు. నిజంగా ఈ పిక్ అలాంటి సందేశమే ఇస్తే.. తెలుగు సినిమా ఇండస్ట్రీలో రాబోయే రోజుల్లో ఎన్నో గొడవలకు ముందే ఫుల్ స్టాప్ పడినట్లుగా భావించవచ్చనేది టాలీవుడ్ అభిమానుల మాట.

# విడుదల తేదీ ప్రకటించిన అనుష్క 'ఘాటి'




అగ్ర కథానాయిక అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఘాటి ఈ సినిమాకు వేదం, కంచె చిత్రాల దర్శకుడు జాగర్లమూడి కృష్ణ (క్రిష్) దర్శకత్వం వహిస్తున్నాడు. 4 ఏండ్ల నుంచి షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం ఇటీవలే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే అనుష్క పుట్టినరోజు సందర్భంగా ఆమెకి శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి విడుదల తేదీని ప్రకటించారు మేకర్స్. ఈ మూవీని సమ్మర్ కానుకగా ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ సందర్భంగా స్పెషల్ వీడియోను వదిలింది. ఈ సినిమాలో అనుష్క ట్రైబల్ అమ్మాయి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. భారతదేశంలోని కొండ లోయలలో నివసించే జీవితాల ఆధారంగా ఈ సినిమా రానుంది. ఇందులో అనుష్క ఒక బాధితురాలి నుంచి క్రిమినల్‌గా, అనంతరం లెజెండ్‌గా ఎలా మారింది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే అంటూ మేకర్స్ తెలిపారు. ఇక కొండపోలం వంటి భారీ డిజాస్టర్ తర్వాత క్రిష్ దర్శకత్వంలో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్ తెరకెక్కిస్తుంది. ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

# ఆ క్రేజీ టాలీవుడ్ డైరెక్టర్‌తో సూర్య సినిమా



సూర్య హీరోగా, చిరుత్తై శివ దర్శకత్వంలో వచ్చిన 'కంగువా' చిత్రం బాక్సాఫీస్ వద్ద బోల్తాపడింది. దీంతో సూర్య నెక్ట్స్ ప్రాజెక్ట్ పై ఫోకస్ చేయనున్నాడు. ప్రస్తుతం సూర్య చేతిలో కార్తీక్ సుబ్బరాజు ప్రాజెక్ట్ తో పాటు మరో ప్రాజెక్ట్ ఉంది. ఈ క్రమంలోనే ప్రముఖ టాలీవుడ్ టాప్ ప్రొడ్యూసర్ సూర్యని ముంబైలో కలిశారు. ఆయనతో పాటు హిట్ స్ట్రీక్ నడిపిస్తున్న క్రేజీ డైరెక్టర్ కూడా ఉన్నారు. ఈ ముగ్గురి కాంబినేషన్‌లో ఓ క్రేజీ ప్రాజెక్ట్ తెరకెక్కించనున్నట్లు తెలుస్తోంది. ఇంతకీ ఆ స్టార్ ప్రొడ్యూసర్, క్రేజీ డైరెక్టర్ ఎవరంటే..


'సార్' వంటి ఘన విజయం తర్వాత వెంకీ అట్లూరి–సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కాంబినేషన్‌లో తెరకెక్కిన 'లక్కీ భాస్కర్' సినిమా బ్లాక్ బస్టర్ గా నిలిచింది. మరోసారి మోక్షజ్ఞ సినిమా కోసం వెంకీ అట్లూరితో నాగవంశీ జతకట్టిన విషయం కూడా తెలిసిందే. అయితే ఈ కాంబినేషన్ ఇంకోసారి కొలాబరేట్ కానున్నారు. అదే సూర్య కొత్త సినిమా కోసం. తాజాగా ఈ ముగ్గురు ముంబైలో కలిశారు. వెంకీ అట్లూరి కథ వినిపించారు. నాగవంశీ ప్రొడ్యూస్ చేయడానికి సిద్ధమయ్యారు. సూర్య కూడా ఆల్మోస్ట్ ఓకే చేసినట్లు తెలుస్తోంది. 'కంగువా' విషయానికి వస్తే.. భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటించారు. నవంబర్ 14న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్‌కి వచ్చేసింది. అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది.



# మీడియాకు బహిరంగ క్షమాపణలు తెలిపిన మోహన్ బాబు

టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు మీడియాకు బహిరంగ క్షమాపణలు తెలిపాడు. మంచు ఫ్యామిలీలో జరుగుతున్న గొడవల నేపథ్యంలో సినీ నటుడు మంచు మోహన్ బాబు జర్నలిస్ట్‌పై దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ దాడి ఘటనలో జర్నలిస్ట్‌కు తీవ్రగాయాలు కాగా.. మోహన్ బాబు క్షమాపణలు చెప్పాలి అంటూ జర్నలిస్ట్ సంఘాలు అన్నీ ధర్నా చేయడం మొదలు పెట్టాయి. ఈ క్రమంలోనే యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసిన మోహన్ బాబు అతడికి బహిరంగ క్షమాపణలు తెలిపాడు. అనంతరం అతడి కుటుంబాన్ని పరమర్శించి.. ఆయన కుటుంబసభ్యులకు సారీ చెప్పారు. మెహన్ బాబుతో పాటు మంచు విష్ణు కూడా జర్నలిస్ట్ రంజిత్‌ను కలిసి పరమర్శించాడు. కాగా.. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి.

# బాలకృష్ణ అఖండ 2తో పాపులర్ హీరోయిన్ కూతురు ఎంట్రీ!



తెలుగు ప్రేక్షకులు ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో టాప్‌లో ఉంటుంది అఖండ 2 బాలకృష్ణ బోయపాటి శీను క్రేజీ కాంబోలో వస్తోన్న ఈ సినిమా 2025 సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానున్నట్టు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ సినిమాతో టాలీవుడ్ సీనియర్ నటి కూతురు సిల్వర్ స్క్రీన్‌పైకి ఎంట్రీ ఇవ్వబోతుందన్న న్యూస్ ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇంతకీ ఆ నటి ఎవరనే కదా మీ డౌటు. అలనాటి అందాల తార లయ కూతురు శ్లోక. అఖండ 2తో శ్లోక ఎంట్రీ దాదాపు ఫైనల్ అయిపోయినట్టేనని తెలుస్తుండగా.. దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే ఆలస్యమని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఇదే నిజమైతే మరి శ్లోక కోసం బోయపాటి ఎలాంటి పాత్రను రెడీ చేశాయనేది ఆసక్తి నెలకొంది. ఈ అప్‌డేట్ అఫీషియల్ అయితే మాత్రం శ్లోక్‌కు గ్రాండ్ డెబ్యూ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. సీక్వెల్‌ను మ్యూజిక్ డైరెక్టర్ ఎస్ థమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ మరో స్థాయికి తీసుకెళ్లడం ఖాయమని రీసెంట్‌గా విడుదల చేసిన ప్రోమో చెప్పకనే చెబుతోంది. ఈ నేల అసురుడిది కాదురా.. ఈశ్వరుడిది అంటూ ప్రోమోలో బాలకృష్ణ చెబుతున్న డైలాగ్స్ అంచనాలు పెంచేస్తున్నాయి. బోయపాటి అఖండ 2లో బాలకృష్ణను ఎలాంటి రౌద్రరూపంలో చూపిస్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు మూవీ లవర్స్. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కించిన ఫస్ట్ పార్టులో ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ లో నటించగా.. శ్రీకాంత్, జగపతిబాబు, పూర్ణ కీలక పాత్రలు పోషించారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,